వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 12, నవంబర్, 2022 16 పేజీలు

## విద్య ఉజ్వల భవిష్యత్తుకు పునాది




జిల్లా కలెక్టర్ శశాంక 2లో..

## భూకంపాన్ని తలపిస్తున్న బ్లాస్టింగ్ మోత

### బాంబుల మోతతో ప్రజలు బెంబేలు
### పట్టించుకోని మైనింగ్ అధికారులు
### మైనింగ్ అధికారుల అండతోనే బాంబుల మోతంటున్న ప్రజలు





2లో..

**గుట్టలు మాయమై ప్లాట్లుగా మారుతున్నాయి**

**అనుమతిలేని బాంబులకు అనధికారికంగా అనుమతులు ఇచ్చేదెవరు?**

ప్రభాతవార్తప్రతినిధి,మహబూబాబాద్

రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అడ్డుఅదుపులేదు. గుట్టలను కొనడం బాంబులు పెట్టడం ఛదును చేసి ప్లాట్లుగా మార్చి కోట్లాది రూపాయలు దండుకోవడం ఇది అంతా చట్టబద్ధంగా సాగుతుందా అంటే లేదనేది ప్రజాబిప్రాయం. మహబూబబాద్ జిల్లాలోని కొరవి కేసముద్రం మరిపెడ తొర్రూర్ మహబూబాబాద్, డోర్నకల్,మహబూబాబాద్ మున్సిపాల్టీ పరిదిలో అనుమతులు లేని బాంబుల మోతలు విన్పిస్తాయి. దీనికి తోడు క్రషర్ మిసన్‌వాళ్లుకూడా తమ ఇస్టాను సారంగా వ్యవహరించడంతో అనేకమంది మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. శుక్రవారం నెల్లికుదరు మండలంలోని కేసముద్రం, నెల్లికుదురు ప్రధాన రహదారి పక్కన వెంకటేశ్వర క్రెషర్ మిషన్‌లో పేలిన బాంబులకు దాదాపు 5కిలోమీటర్ల దూరం వరకుఉన్న ఇండ్లలోని జనం భయాందోళనకు గురైనారు.

నెల్లికుదురు,ప్రభాతవార్త

మండలంలోని నైనాల శివారులోని వెంకటేశ్వర క్రషర్‌లో గురువారం రాత్రి పేల్చిన బ్లాస్టింగ్‌తో విపరీతమైన శబ్దంతో కూడిన బ్లాస్టింగ్ చేయగా 'భూకంపం వచ్చిందా' అనే రీతిలో ఎవరికివారు ఇండ్లల్లో నుండి బయటకువచ్చి వారివారి ఇండ్లను చూసుకుని, ఎక్కడిదీ ఈ శబ్దం అనే అలోచకు దారితీసిన బారీ విస్పోటన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఈ విస్పోటన శబ్దం దాదాపు 4కిలోమీటర్ల దూరంలో ఉన్న నెల్లికుదురు మండల కేంద్రాన్ని సైతం తాకింది. ఈ శబ్దానికి ఇండ్లు కదిలినట్లు అయ్యాయని,తలుపులు కొట్టినట్లు ఆయ్యాయని,గోడలు కూలుతాయా అన్నట్లు భయాందోళనకు గురైయ్యామని పలువురు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.

## మున్సిపాల్టీ నిధులు నీటిపాలు



8లో..

### నాణ్యత లేకుండా సైడ్‌డ్రెయిన్ నిర్మాణం
### అధికారులు ఆదేశించినా పెడచెవిన పెడుతున్న కాంట్రాక్టరు

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త : ప్రభుత్వం నుండి మంజూరయ్యే నిధులతో పాటు మహబూబాబాద్ మున్సిపాల్టీకి ప్రజలు కష్టపడి చెల్లిస్తున్న పన్నులతో

## ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి



16లో..

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

## పోడు భూముల సర్వే
## నెలాఖరుకు పూర్తి చేయాలి



16లో..

భూపాలపల్లి, ప్రభాతవార్త

నవంబర్ నెలాఖరు వరకు పోడు భూముల సర్వే పూర్తి చేసి గ్రామ, డివిజన్, జిల్లా సభలను పూర్తి చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోడు భూముల సర్వే, ధరణి ధరఖాస్తులు తదితర అంశాలపై కలెక్టర్, ఎస్పీలతో రాష్ట్ర సీఎస్ సోమేష్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలసి మంత్రి కాన్పరెన్స్ నిర్వహించారు.

# భూకంపాన్ని తలపిస్తున్న బ్లాసింగ్ మోత





**మొదటి పేజీ తరువాయి..మహబూబాబాద్**

క్రషర్ మిషన్ నుండి వచ్చిన రాళ్లకు బాలాజి తండాకు చెందిన యువకుడికి తీవ్రగాయాలు అయ్యాయి. అది అట్లఉంటే జిల్లాకేంద్రంకు కూతవేటు దూరంలోనే నాలుగు వైపులుగా ఉన్న జాతీయరహదారుల పక్కనే రియల్ ఎస్టేట్ మాఫియా బరితెగించి గుట్టలను బ్లాసింగ్లతో పింపిండి చేసి పాత అనవాళ్లు భూతద్దం పెట్టి చూసినా కనపడ కుండా చేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఈ గుట్టలను కొనుగోలు చేసిన సమయంలో అనేక చెట్లు కూడా ఉంటాయి. అ చెట్లను కూడా నరికి వేశారు ఎన్నో ఎండ్లుగా ప్రకృతి ఇచ్చిన చెట్లను నరకడం వల్ల పర్యావరణకు ముప్పుగా ఏర్పడుతుంది. తొలగించిన చెట్లకు బదులు మరోచోట కొత్తగా నాటారా.. అసలు ఈ చెట్లను నరకడం కోసం ఏమైనా అనుమతులు తీసుకున్నారా, లేదంటే అనుమతులు అవసరం లేదా అనే విషయాలను ప్రజలకు చెప్పాల్సిన బాద్యత ప్రభుత్వ అదికారులపై ఉంది. ఇప్పటికి ఈ బాంబులు పేల్చు కోవడానికి ఏ శాఖ అనుమతి ఇస్తుందో అనేది తమకు తెలియదని వివిద గ్రామాల ప్రజలు అంటున్నారు. కండ్లముందే రియల్ ఎస్టేట్ వ్యారుల చేతిలో గుట్టలు బాంబులకు మాయమై దానిస్థానంలో గృహాలు నిర్మించుకోవడానికి ప్లాట్లుగా ఏర్పడ్డాయి. ఒక నాడన్నా ఈ బాంబులకు అనుమతి ఉందా లేదా అనేది సంబందింత శాఖలు ప్రశ్నించిన దాఖలాలు లేవనేది ప్రజల నుండి వస్తుంది. ఒకవేళ్ల అనుమతి ఉన్నా లేకున్నా అ ప్రాంతమును అదికారులు సందర్శించి అన్ని సక్రమంగానే ఉన్నాయనో లేదంటే తప్పుడు పద్దతిలో చేపడుతున్నారనో అనే విషయాలను మీడియా ద్వారానో, ఇతర పద్దతుల్లోనైనా చెప్పేవారు. కాని అలాంటిది ఏమి లేదనేది ప్రజల నుండి వస్తున్నది. కొరివి మండలంలోని బలపాల సమీపంలో 100ఎకరాలలో గ్రామపంయచాయితీ అనుమతి లేకుండానే లేఅవుట్ లేకుండానే అమ్మకాలు చేస్తున్నారు. దీనికితోడు అ 100ఎరకాలలోఉన్న గుట్టలను బాంబులతో పేల్చి సదునుచేశారు. అట్లనే కందికొండ గుట్టసమీపంలో కూడా ఇదేతంతు సాగుతున్నది. ఈ బ్లాసింగ్లు రెండు ఏండ్లుగా సాగుతూనే ఉన్నాయి. మహబూబాబద్ నుండి తాళ్లపూసపల్లి వేళ్లెదారి కలెక్టర్కార్యాలయంకు సమీపంలోనే ఉన్న గుట్టలను బాంబులతో పేల్చి ప్లాట్స్ గా మార్చారు. ఇది రెండు నెలలక్రితం జరిగింది అట్లనే శనిగపురం సమీపంలో ఉన్న గుట్టలను పేల్చి ప్లాట్స్ గా మార్చుడంకోసం భూమిని సదునుచేశారు. ఇంకా ఇదే తాళ్లపూసల్లి రోడ్డు కలెక్టరేట్కు కూతవేటు దూరంలోను రోడ్డుకు అనుకునే ఉన్న గుట్టను లేకుండా చేస్తున్నారు. భూమికి రేటు కోట్లాదిగా రావడంతో పనికిరాని గుట్టలను ప్రజలకు అక్సిన్ఇచ్చె చెట్లను బాంబులతో ద్వంసం చేస్తున్నారు. అదికారులు ప్రజాప్రతినిదులు స్పందించి చట్టబద్దంగా అమలుజరిగే విదంగా చర్యలు చేపట్టాలని కొరుతున్నారు ప్రజల విన్నపాలకు సాను కూలంగా స్పందిస్తారో లేదో చూడాలి.

**మొదటి పేజీ తరువాయి, నెల్లికుదురు,**

ఇది ఇలా ఉండగా క్రషర్కు సమీపంలో ఉన్న రత్తిరాం తండ, బాలాజీ తండ, నల్లగుట్టతండాల్లో మేము ఇటీవల నిర్మించుకున్న ఇండ్లకు పగుళ్ళు ఎర్పడ్డాయి, ఇంటికప్పు పెచ్చులు ఊడిపడ్తున్నాయి, ఇంటి మందు నిర్మాణం కూలిపోయింది, పెంకిటిల్లు పగుళ్ళుపడి కూలింది, రా త్రి పేల్చిన బాంబుకు లేచిన రాయిపెచ్చులు తమపై పడటంతో చేయితిగాయం ఐందని అరోపిస్తూన్నారు. తాము సంవత్సర కాలంగా బ్లాసింగ్తో మాగ్రామాలు, తండాలకు ప్రమాధం పొంచి ఉందని అధికారులకు తెలిపినా ప్రయోజనం లేదని, మైనింగ్ అధికారులు పూర్తిగా ని ద్రమత్తులో ఉన్నారని, ఏ ఒక్కనాడు కూడ మైనింగ్ అధికారులు క్రషర్పై చర్యలు తీసుకోలేదన్నారు. అన్నింటికి విసిగిన క్రమంలో గురువారం బారీ శబ్దంతో ఈ బ్లాసింగ్ చేశారన్నారు. ఇపటికైన అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నెల్లికుదురు-కేసముద్రం రహాదారిపై రత్తిరాం తండ సర్పంచ్ బిక్కునాయక్, నల్లగుట్ట తండ సర్పంచ్ బీముడు, రైతు బందు మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్రెడ్డి, ప్రజా సంఘాల నేతలు తిలక్బాబు, అశోద బాస్కర్, బిర్రు యాకయ్యతోపాటు తండావాసులు రాస్తారోఖోను నిర్వహించారు.

**న్యాయం జరిగేదాక క్రషర్ నడిపించోద్దు :**

రాస్తారోఖోను ఉద్దేశించి వారు మాట్లాడుతూ...క్రషర్తో పంటలు దెబ్బతింటున్నాయని, పెలుల్లతో తండాల్లో చిన్న పిల్లలు ఊపిబిగిపడ్తున్నారని, కష్టపడి కట్టించుకున్న ఇండ్లు చీరికలు, నెర్రెలతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయని, ప్రజలకు నష్టం కలిగించే పెలుడు పదార్థాలతో బాంబుల మోతను పేల్చే అధికారం ఏ అధికారులు ఇచ్చారని ! నిర్వాహకుల వద్ద ఉన్న పర్మీషన్ కాగితాలను తీసుకురావాలని రోడ్డు మోరాయించారు. కాగ విషయం తెలుసుకున్న స్ధానిక ఎస్సై జితేందర్ సంఘటన స్ధలానికి చేరుకుని న్యాయం జరిగేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, ట్రాఫిక్ అంతరాయం కలిగించోద్దని నచ్చచెప్పి రాస్తారోఖోను విరమింప చేశారు.





**మూడు రూంల ఇల్లు నిర్మించుకున్నాను, పగుళ్ళు వచ్చింది**

గుగులోతు రమేష్ బాలజీతండ నేడు కష్టపడి నిర్మించుకున్న మూడు గదుల ఇంటికి గురువారం రాత్రి క్రషర్మిల్లో పేల్చిన శబ్దానికి ఇల్లుపగుళ్ళు వచ్చి, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నాయి.

**ఇంటిముందు కూలిపొయింది ః గుగులోతు నాందేవ్ బాలజీతండ**

ఇంతకు మునుపు ఎన్నోసార్లు పేలుల్లకు ఇండ్లకు నెర్రెలు వస్తున్నాయని చెప్పాం వినడం లేదు, గురువార రాత్రి పేల్చిన బాంబు పెలుడుకు ఇంటిముందు కూలిపొయింది.

**ఇల్లు క్రాక్లు వచ్చింది : గుగులోతు అనీల్ బాలాజీ తండ**

నేను నాలుగు గదుల ఇల్లును నిర్మించుకున్నా, గురువారం పేల్చిన బాంబు పెలుడుకు ఇల్లు పూర్తిగా క్రాక్వచ్చింది.

**ఇంటి నిర్మాణంలో గోడలు చీరికలు వచ్చాయి : గుగులోతు బాలాజీ నల్లగుట్టతండ**

నేను గత మూడు నెలల క్రితం రూ.14లక్షలతో ఇల్లు నాలుగు గదులు ఇల్లు నిర్మించుకున్నాను. గురువారం బాంబుపెలుల్లకు గోడలకు చీరికలు వచ్చాయి.

**చేతికి గాయం ఐయ్యింది : గుగులోతు రాజేష్ బాలాజీ తండ**

నేడు రాత్రి దాదాపు 8.30ని సమయంలో ఇంటిముందు పోన్మాట్లాడుతున్నాను, అసమయంలో విఫరీతమైన శబ్దంతో పేలిన బాంబుమోతకు రాతిపెచ్చులు వచ్చి నా చేతిపై పడటంతో చేతికి గాయం ఐయ్యింది.

**మా క్రషర్కు ప్రభుత్వ పరంగా ఉండాల్సిన అనుమతులన్నీ ఉన్నాయి : క్రషర్ యజమాని సారంపెల్లి వెంకట్రెడ్డి**

మేము గత దశాబ్దకాలంగా క్రషర్ను నడుపుతున్నాము, ఏనాడు కూడ ఏలాంటి సంఘటనలు జరుగలేదు, జరుగాలని మేము ఎప్పుడు అనుకోము, బండలతోనే కంకర తయారు చేయాలని కాబట్టి బ్లాస్టింగ్ తప్పదు, బ్లాస్టింగ్కు ఉండాల్సిన అన్ని ప్రభుత్వ అనుమతులు ఉన్నాయి.





# విద్య ఉజ్వల భవిష్యత్తుకు పునాది

## జిల్లా కలెక్టర్ శశాంక



**కేసముద్రం, నవంబర్ 11, ప్రభాతవార్త**

విద్యార్థుల ఉజ్వల భవిష్కత్తుకు విద్యనే పునాది అని, ప్రణాళికా బద్దంగా ఇష్టపడి తమ చదువులు కొనసాగించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక కోరారు. మండలంలోని పెనుగొండ జడ్పీహైస్కూల్లో స్టడీ అవర్స్ కొరకు పేరేంట్ ్స కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అల్పాహార విందు కార్యక్రమాన్ని కలెక్టర్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు స్టడీ అవర్స్ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించడం వల్ల భవిష్కత్తుకు బంగారు బాట వేసుకోవచ్చన్నారు. స్టడీ అవర్స్లో విద్యార్థులకు అల్పాహారం అందించే విధంగా పేరెంట్ ్స కమిటి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇకముందు కూడా పేరెంట్స్కు అనుకూలంగానే పేరేంట్ ్స కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద దాతలు ఇచ్చిన స్థలంలో చేపట్టిన అదనపు గది నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ హై, ఎంపిడిఓ రోజారాణి పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ జీలపల్లి మహిళ కమిటీ ఎన్నిక

## గ్రామ అధ్యక్షురాలుగా చింతల లక్ష్మీ

**మహముత్తారం, నవంబర్ 11, ప్రభాతవార్త**

మహముత్తారం మండలలంఒని జీలపల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ మహిళ కమిటీని శుక్రవారం ఏర్పాటు చేసుకున్నారు. టిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్చ పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు మండలంలో మహిళ గ్రామ కమిటీలను నియమిస్తున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి తెలిపారు.టిఆర్ఎస్ పార్టీ గ్రామ మహిళ గౌడర అధ్యక్షురాలుగా పంతకాని మధునమ్మ, అధ్యక్షురాలుగా చింతల లక్ష్మీ, ఉపాధ్యక్షురాలుగా ఇరికి లక్ష్మీ, తిప్పర్తి మారక్క, చిడం రజిత, పంతకాని శ్యామల, ప్రధాన కార్యదర్శిగా పంతకాని నవీన, కార్యదర్శిగా నక్క అంజలి, సోయం పద్మ, జనగాం శ్యామల, కోశాధికారిగా ఇనుకొండ లక్ష్మీ, సంయుక్త కార్యదర్శిగా మారపాక లలిత, కురుసం కుమారి, ఎల్లాది ఎర్రక్క, గుర్జాల లక్ష్మీ, ప్రచార కార్యదర్శిగా కోడి రాజలక్ష్మీ, కోడి సూరమ్మ, దరిపెల్లి రజిత, చెన్నూరి బానక్క, ములకల రాజక్కలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పంతకాని లస్మయ్య, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సతీష్, కొర్లకుంట ఎంపిటీసీ కోడి అర్జయ్య, జీలపల్లి సర్పంచ్ కొడపర్తి మల్లిక-సత్యనారాయణ, ఉపసర్పంచ్ పెండ్యాల వెంకటమ్మ, మేడిపల్లి కిరణ్, బల్ల సంపత్, కొడపిర్త లక్ష్మీ, గ్రామశాఖ అధ్యక్షులు వావిల్ల శ్రీశైలం, గురిజాల సంతోష్, శంకర్, మేడిపల్లి రామయ్య(పెద్ద), లచ్చయ్య, పంతకాని రవీందర్, ప్రవీణ్, తాళ్లపెల్లి రాజయ్య, నగేష్, మారపాక దుర్గయ్య, ఇరికి రాజు, చిడెం సంపత్, దరిపెల్లి రాజయ్య, చెన్నూరి దుర్గయ్య, జీలపల్లి నాయకులు అదేవిధంగా మహుత్తారం గ్రామకమిటీ అధ్యక్షుడు దొడ్ల రామచంద్రం, మహిళ గ్రామ అధ్యక్షురాలు పాగే స్వర్ణలత, మహబూబ్పల్లి మహిళ గ్రామ కమిటీ అధ్యక్షురాలు బౌతు సుజాత, మాదారం గ్రామ అధ్యక్షులు దాసరి జంగు, మలుగుపల్లి యూత్ అధ్యక్షులు బూతం మధూకర్, వావిల్ల నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్యకు మార్గదర్శి అబుల్ కలాం ఆజాద్

## ఆదర్శ హై స్కూల్ చైర్మన్ కరుణాకర్రావు.

## ఆదర్శలో జాతయ విద్యా దినోత్సవ వేడుకలు

**కాటారం, నవంబర్ 11, ప్రభాతవార్త**

గుణాత్మక విద్యకు మార్గదర్శి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్లో స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మైలానా అబుల్కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు..అనంతరం విద్యార్థులకు సమాజంలో విద్య ప్రాధాన్యతపై వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు బహుమతులు అందజేశారు...ఈ కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్రావు, ప్రిన్సిపాల్ కృషిత పాల్గొన్నారు.

# పురుగు మందుల వాడకంపై జాగ్రత్తలు వహించాలి

<u>నల్లబెల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త</u>

మనం సాగు చేసే పంటలపై ఉపయోగించే పురుగుల మందుల వాడకంపై తప్పనిసరిగా జాగ్రత్తలు వహించాలని ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెని నర్సంపేట డివిజన్ ప్రతినిధి నానబోయిన ఓదేలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో శుక్రవారం సేఫ్ యూజ్ ఫెస్టిసైడ్స్ వారోత్సవాల్లో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓదేలు మాట్లాడుతూ రైతులు పురుగుల మందుల వాడకంలో తగు సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. ఆహార పదార్థాలతో పురుగుల మందులను రవాణా చేయకూడదని అదేవిధంగా




ఈ పురుగు మందులను పిల్లలకు దూరంగా ఉంచాలన్నారు. పురుగు మందుల డబ్బాతో వచ్చే పత్రాన్ని జాగ్రత్తగా చదువుకొని మోతాదు ప్రకారం వాడటంతో పాటు అందులో ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పంట చేల్లపై పురుగుల మందు పిచికారి చేసే వ్యాక్తి మొకం కనిపించకుండా మాస్కు ధరించడంతో పాటు చేతులకు గ్లౌజులు వాడాలని అది విధంగా గాలి వీచే వైపు పిచికారి చేయడంతో పాటు ఈ పని చేసే సమయంలో ఎలాంటి పొగ త్రాగకూడదన్నారు. ముఖ్యంగా పురుగుల మందు ఉపయోగించిన పొలంలో హెచ్చరిక పోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆయన రైతులను కోరారు. అనంతరం ప్రత్యక్షంగా సంబంధిత జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ స్టాఫ్ మల్లేష్, రాజు, రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

<u>దుగ్గొండి, నవంబర్ 11, ప్రభాతవార్త</u>

నేడు విద్యుత్‌కు సరఫరాకు అంతరాయం ఉంటుందని దుగ్గొండి ఏఇ రాంమూర్తి ఒక ప్రకటణలో తెలిపారు. ప్రతి నెల రెండో శనివారం సబ్‌స్టేషన్ మరమ్మత్తులు జరుగుతాయన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి

<u>నల్లబెల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త</u>



ఇటీవల నల్లబెల్లి మండల కేంద్రం సమీపంలో ఉన్న జాతీయ రహదారి ఎక్స్ రోడ్డు నుండి దుగ్గొండి మండలం గిర్నిబావి వరకు ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం రోడ్డు విస్తరణ పనులను ఆయన ఆకస్మికంగా పరిశీలించి నాణ్యతతో కూడిన పనులు చేపట్టడంతో పాటు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారును ఆయన ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణతో ఇండ్లు కోల్పోతున్న బాదితుల సమస్యలను ఆయన క్షున్నంగా విన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

<u>రామగిరి, నవంబర్11, ప్రభాతవార్త</u>



అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఫాడేషన్ సభ్యులు చారి అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే శుక్రవారం రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైనా గ్రామ సర్పంచ్ కొండవేన ఓదేలు యాదవన చేతు మీదుగా ఇటీవలే శిక్షణను పూర్తి చేస్తున్న మహిళలకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్టిఫికేట్స్ ను అందజేశారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం నిత్యవసర సరకుల ధరలు అధికంగా పెరిగాయని ఈ క్రమంలో ప్రతి ఈ మహిళ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణను టైలరింగ్, మగ్గం వర్కు, బ్యూటిషన్, తదితర శిక్షణలను సద్వినియోగం స్వయం ఉపాధిని పొందాలన్నారు. దీంతో కొంత ఆర్థికంగా నెలదొక్కుకోవచ్చని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

<u>నల్లబెల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త</u>



మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన సపావట్ కేవల్లా ఇటీవల ఎలుగుబంటి దాడిలో తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. ఆ మృతుని కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించడంతో పాటు 25వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ముందుగా మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

<u>నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త</u>



సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నర్సంపేట పట్టణ సిఐ పులి రమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పోలీస్టేషన్ ఆవరణంలో స్వయం కృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చైల్డ్‌లైన్, 1098, ఎఫ్ఎంఎం, సోషల్ సర్వీస్ సొసైటిలు ముద్రించిన ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, బాలల(మానవ) అక్రమ రవాణాలకు సంబందించిన వాల్ పోస్టర్లను నర్సంపేట పట్టణ సిఐ పులి రమేష్‌గౌడ్, ఎస్ఐలు ఎ.సురేష్, కే.లక్ష్మిలు ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు సైబర్ నేరాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వయం కృషి సంస్థ సెక్రటరి బెజ్జంకి ప్రభాకర్, ఏఆర్ఎస్ సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, కొమ్ముల సతీష్ పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులకు కాంస్య పథకం

<u>ఓదెల, ప్రభాత వార్త:</u>

ఓదెల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో చదువుకున్న మడక గ్రామానికి చెందిన జి. ఆదిత్య ఏడో తరగతి, కొలనూర్ గ్రామానికి చెందిన పి. అరవింద్ 6వ తరగతి మంచిర్యాలలో నిర్వహించిన ఫస్ట్ ఓపెన్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ 2022 పోటీలను మంచిర్యాలలో నిర్వహించగా అందులో జి. ఆదిత్య, పి. అరవింద్ విద్యార్థులు కాంస్య పథకాలు సాధించడంతో విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎండి. జావిద్ ఉపాధ్యాయులు అభినందించారు.

# నేరాలు-దారుణాలు



## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

<u>పెదవంగర, నవంబర్ 11, ప్రభాతవార్త</u>



ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మధ్య దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని ఎంపీపి ఈదూరి రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి, కోరిపల్లి, పోచంపల్లి, ఉప్పరిగూడెం, బాలోజి తండలో తొర్రూరు వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో ఐకెపి ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచ్, ఎంపీటీసీలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తూ కనీస మద్దతు ధర కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత సాగునీరు, విద్యుత్ సరఫరా అందుబాటులో ఎరువుల సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోటార్లకు మీటర్లు పెట్టాలని చూస్తుందని, అందుకే సీఎం కేసీఆర్ పూర్తిగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బానోత్ జమున, శ్రీనివాస్, శోభాప్రసాద్, సుదగాని యాదలక్ష్మి మనోహర్, ఎంపీటీసీలు సాయిని ఝాన్సీ, ఎర్ర సబిత, బానోత్ విజయ, రైతు కోఆర్డినేటర్లు మల్లికార్జున చారి, కృష్ణారెడ్డి, ఉపేందర్ రెడ్డి, నాయకులు బానోత్ శ్రీనివాస్, ఆరుట్ల వెంకట్‌రెడ్డి, ఏఈవో అశ్విని, ఏపిఎం నరేంద్ర కుమార్, గోపాల్, ఉషయ్య, మల్లేష్ గౌడ్, ఉపసర్పంచ్ వీరారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

<u>గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త</u>

గూడూరు, అయోధ్యాపురం సబ్‌స్టేషన్ల పరిధిలో ఈనెల 12న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎఇ ప్రణీత్ తెలిపారు. ఈ రెండు సబ్‌స్టేషన్లలో మెయింటెనెన్స్ పనులు నిర్వహిస్తున్నందున శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఈ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఈ విశయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి సాయం

<u>గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త</u>

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన మత్స్యకారుడు గడ్డం రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో మృతుడి కుటుం సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి రూ.3 వేల నగదుతో పాటు 50 కేజీల బియ్యం అందజేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కత్తి స్వామి, బీరం శ్రీపాల్‌రెడ్డి, స్థానిక ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, రసూల్, యాకయ్య, యాదగిరి, వెంకన్న, రాములు, సంపత్, శ్రీను, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజు హోటల్ మిర్చి బలే పసంద్: ఎమ్మెల్యే

<u>నల్లబెల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త</u>

మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణ పనులను పరిశీలించేందుకు వచ్చిన



నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తన స్వగ్రామం నల్లబెల్లి మండల కేంద్రం కావడంతో గతంలో తన స్నేహితులతో కలిసి మిర్చి తిన్న సన్నివేశాన్ని గుర్తు చేసుకుంటూ శుక్రవారం మండల కేంద్రం బస్టాండ్ సమీపంలోని రాజు హోటల్‌లో పార్టీలకు అతీతంగా గ్రామస్తులతో కలిసి మిర్చి తింటూ రాజు హోటల్ మిర్చి బలే పసంద్ అని కితాబు ఇచ్చారు. ఆ హోటల్‌లోని ఐదు వందల రూపాయల మిర్చిలను కొనుగోలు చేసి గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే మిర్చి బుజించి తన పాత జ్ఞాపకాలను గ్రామస్తుల సమక్షంలో గుర్తు చేసుకున్నారు.

పరకాల వార్త

# భక్తులతో కిటకిటలాడిన బుగులోని జాతర

**-పాడిపంటలు అభివృద్ది చెందాలని మొక్కలర్పించిన ప్రజలు**

**-స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు**

**-నాలుగో రోజు వేలదిగా తరలివచ్చిన భక్త జనం**

**-వెంకటేశ్వర స్వామి జాతరలో అడుగడునా నిర్లక్ష్యం నిర్లక్ష్యమే !**

*రేగొండ, నవంబర్ 11, ప్రభాతవార్త*

ప్రతి ఏటా కార్తీక మాసంలో జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర నాలుగో రోజు శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. వెంకటేశ్వర స్వామికి ఆలయ పూజారి కుర్మచలం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా పూజాలు నిర్వహించారు. నాలుగో రోజు కూడా జాతరకు వేలాది మంది భక్తులు వచ్చి పూజాలు చేశారు. పాడిపంటలు అభివృద్ది చెందాలని వెంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు జాతరకు తరలిరావడంతో జాతర ప్రాంగణం అంతా భక్తజన సందేహంగా మారింది. భక్తులు వివిధ వాహనాలలో తరలివచ్చి జాతర ప్రాంగణంలో ఉన్న విప్ప చెట్టు ప్రదిక్షణలు చేసి మొక్కలు సమరి ్పంచున్నారు. మండలంలోని తిరుమలగిరి, సుల్తాన్పూర్ జగ్గయ్యపేట వెంకటేశ్వర్లపల్లి, జూబ్లీనగర్ గ్రామాల ప్రజలు బంధుమిత్రులతో కలిసి వచ్చి స్వామి వారికి



మొక్కలు చెల్లించి మేకలు, గొర్లు కోళ్లు కోసుకొని విందులు వినోదాలు చేసుకున్నారు. జాతర చుట్టుపక్కల గ్రామాల్లో పండగ వాతావరణ కనబతుతుంది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘాన్ని జరగకుండా రేగొండ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి పోలీస్‌తో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు.

**జాతర వైద్య సేవలు..**

రేగొండ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ నిహారిక ఆద్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు జాతరకు వచి ్చ అలిపిఓయిన భక్తులకు గ్లూకోస్ పౌడర్ ప్యాకెట్లను అందజేశారు. జాతర చైర్మన్ కడారి జనార్థన్, ఈవో శ్రీనివాస్, ధర్మకర్తలు అమ్ముల సదయ్య పూజారి రవి కొప్పుల రాము, ఓదాకర్ రజిత, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్‌కుమార్, సిబ్బంది అరవి సుధాకర్, శ్రావణ్‌లు జాతరలో ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పరిశీలించారు.

**జాతరలో అడుగడుగునా నిర్లక్ష్యమే**

జాతరలో అడుగుడున జాతర కమిటీ నిర్లక్ష్యమే కనిపిస్తుంది. అధికారుల అలసత్వంతో వెంకటేశ్వర స్వామి సాక్షిగా భక్తులు ఇబ్బందుల పడకతప్పలేదు. గుట్ట దిగువ ప్రాంతంలో బోర్ల సహాయంతో గుట్టపై వరకు తాగు నీరు అందించేందుకు నల్లాలు ఏర్పాటు చేసినప్పటికి అధికారి నిర్లక్ష్యం మూలంగా తాగు నీరు అందలేదు. దీంతో గుట్టపై వెళ్లిన భక్తులకు దూపకు ఏడ్చారు. దాహానికి తీవ్ర ఇబ్బంది పడి భక్తులు జాతర కమిటీపై పలు ఆరోపణలు చేశారు. వాహనాల రాకపోకలతో రహదారులన్ని దుమ్ము లేచి భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. జాతరలో సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో అధికారులు, జాతర కమిటీ నాయకులు భక్తులు ఆరుపణలు చేశారు. ప్రతి ఏటా భక్తులు ఇబ్బందులు పడవలసిందేనానని ఆందోళన వ్యక్తం చేశారు....

**జాతర పమీక్ష సమావేశంలో గండ్ర దృష్టికి తీసుకెళ్లిన కానీ ఎలాంటి ఫలితం లేదు**

శ్రీబుగులోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల్లో జరిగే ముందు జాతర పాలకవర్గ, వివిధ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు జరిగింది. ఈ సమావేశంలో ఈ స్నానాల గుండాల విషయం పై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దృష్టికి తీసుకెళ్లిన కానీ ఏలాంటి ప్రయోజనం లేదరి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్నానాలు చేసే గుండంలో ముడుగు నీరు ఉండడంతో స్నానాలు ఆచరించకుండానే భక్తులు నీళ్ల తలపై చల్లుకొని మొక్కలు సమర్పించుకున్నారు. జాతర కమిటీని, అధికారులని తిట్టని భక్తుడు లేడు అంటే జాతరలో సౌకర్యాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవాల్సి న పరిస్థితి. ఏది ఏమైనప్పటికి వచ్చే జాతరకైనా రెండు నెలల ముందుగానే రహదారులు ఏర్పాటు చేసి, గుట్టపై వరకు కూడా మంచి నీటి సప్లై చేయాల్సి న బాధ్యత అధికారులపై ఉందని పలువురు భక్తులు కోరుతున్నారు.

## చెకుముఖి సైన్స్ సంబరాల గోడపోస్టర్ ఆవిష్కరణ

*పర్వతగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న చెకుముఖి సైన్స్ సంబరాలు 2022లో భాగంగా పర్వతగిరి మండల కేంద్రంలో పర్వతగిరి మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ, ఎంఇవో మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి, జడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం ఎండి. జలీమ్, మండల జన విజ్ఞాన వేదిక కన్వీనర్ పాక శ్రీనివాస్, ఆధ్వర్యంలో చెకుముఖి సైన్స్ సంబరాల గోడ పత్రిక శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎవివో చదువుల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి శాస్త్రీయ సమాజ నిర్మాణంలో భాగంగా విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి, పరిశీలన, పరిశోదన, ఫలితాల పట్ల పూర్తి శాస్త్రీయ ఆవిష్కరణలు, కచ్చితమైన స్థాయిలలో ఏర్పరిని నూతన ఆవిష్కరణలు కనుగొన బడాలని అందుకు ఉపాధ్యాయులు విద్యార్థులలో భావనలు పెంపొందించాలని కోరారు. నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి, హెచ్ఎం ఎండి జలీల్, పిఎస్ హెచ్ఎం చంద్రమౌళి, సైన్స్ ఉపాధ్యాయులు, మండల ఎంఇవో సత్యనారాయణ, నోడల్ అధికారి లింగారెడ్డి, ఉపాధ్యాయులు వంశీమోహన్, రమేష్, భాస్కర్, రాజు, రాధకృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఎంఇవో

*పర్వతగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త*



తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వడ్లకొండ , కమ్మలకుంట తండా ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ సందర్శించారు. తరగతుల పరిశీలన చేశారు. పాఠ్యబోధన విధానం, పాఠ్యప్రణాళిక పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం చేయాలని, తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను కొలమానంగా తీసుకొని అందరు విద్యార్థులు కనీస అభ్యాసన సామార్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌గౌడ్, దామోదర్‌రెడ్డి, సిఆర్‌పి సంధ్య పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**-ఉద్యానవన డిప్యూటి డైరెక్టర్ శ్రీనివాసరావు**

*రాయపర్తి, నవంబర్ 11, ప్రభాతవార్త*



ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానవన శాఖ డిప్యూటి డైరెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం, రాయపర్తి, గ్రామాలలో గత మూడు నెలల క్రితం నాటిన ఫామాయిల్ తోటలను పరీక్షించి రైతులకు తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫామాయిల్ తోటలు నాటిన నాటి నుండి రెండు సంవత్సరాలు సంరక్షించినట్లయితే మనకు మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఫామాయిల్ తోటలలో అంతర పంటలు వేసుకొని వాటి ద్వారా కూడా రెండు సంవత్సరాల వరకు ఆధాయం పొందవచ్చునని తెలిపారు. అధికారుల సూచనల మేరకు తోటల్లో ఏ పంటలు వెయ్యాలో నిర్ణయించుకొని వేయాలని కోరారు. మండలంలోని రైతులు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని ఉపయోగించుకొని ఫామాయిల్ తోటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవ అధికారి ఐలయ్య, రామ్‌చరణ్, ఇంద్రస్టీస్ ఎగ్జిక్యూటీవ్ దేవరాజు, రైతులు, బిల్లా సుభాష్‌రెడ్డి, సంది బుచ్చిరెడ్డి, ఉల్లేంగుల నర్సయ్యలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

*మహాముత్తారం, నవంబర్ 11, ప్రభాతవార్త*

మండలంలోని యామన్‌పల్లికి చెందిన జాడీ పోషయ్య(చెవిటి) కుటుంబానికి 25కిలోల బియ్యంను అందజేసినట్లు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు శుక్రవారం తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి చేయూతనిచ్చినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసీ రత్నం కిచ్చయ్య, రత్నం సీతరాజయ్య, జాడీ గడ్డమీది దుర్గయ్య, జాడీమేకల లచ్చయ్య తదితరులు ఉన్నారు.

## బాలికలు సాధికారత సాధించాలి

*పర్వతగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త*

విద్యార్థినీలు సాధికారత సాధించాలని పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయులు బాస్కె రాజు అన్నారు. శుక్రవారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బాలికల సాధికారత కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు జలీల్ అధ్యక్షతన జరిగింది. స్థానిక వైద్యా ఆరోగ్య శాఖకు చెందిన హెల్త్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, అలాగే ఆశావర్కర్ శోభారాణి హాజరయ్యారు. పాఠశాల నుండి గర్ల్ ్స చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్‌గా రాదకృష్ణ హాజరయ్యారు. జీవన నైపుణ్యాలు వివరించడానికి పాఠశాల ఆంగ్లోపాధ్యాయులు ఎల్.వంశీమోహన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలీల్ మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లలో వ్యక్తిగత చిత్రములు, ఫోటోలు ఉండవద్దని బాలికలకు తగు సూచనలు తెలియజేశారు. హెల్త్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ వారి ఆరోగ్య సమస్యలను వైద్యాధికారుల దృష్టికి స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మేడంలకు తెలియజేసి తగు సూచనలు, వైద్య సహాయం తీసుకోవాలని చెప్పారు.



## నిరుపేద బిసీలకు బిసిబంధు అమలు చేయాలి

*మల్హర్‌రావు, నవంబర్ 11, ప్రభాతవార్త*

నిరుపేద బిసిలకు బిసి బంధు పథకాన్ని అమలు చేయాలని మండల బిసి కులాల ఐక్య కార్యాచరణ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కొయ్యూరు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బిసిలకు జరుగుతున్న అన్యాయాలు మరియు ఆర్థిక అవసరాల దృష్ట్యా బిసి కార్పోరేషన్‌లోన్ల మంజూరు చేసి నిరుపేద బీసిలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు నిరుద్యోగ యువకులకు ఉద్యోగ భద్రత బిసి విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్‌తో కూడిన విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అలాగే ఎలక్ట్రిసిటి బిల్లులో బిసిలకు 100 యూనిట్ల వరకు ఉచితంగా కరె ంటు సరఫరా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిసి నాయకులు విజయగిరి సమ్మయ్య కటకం శ్రీనివాస్‌చ ఓదెల బ్రహ్మాచారి, అక్కల బాపు, వేముల పర్వతాలు మోతుకు మహేష్, పాల్గొన్నారు.

## ఎబివిపి వరంగల్ మహానగ సంయుక్త కార్యదర్శిగా బెల్లం కార్తిక్

*రాయపర్తి, నవంబర్ 11, ప్రభాతవార్త*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ మహానగర సంయుక్త కార్యదర్శిగా వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన బెల్లం కార్తిక్‌ను తెలంగాణ రాష్ట్ర ఎబివీపీ ఉపాధ్యక్షుడు డాక్టర్ రాజేందర్ నియమించారు. ఈ సందర్భంగా బెల్లం కార్తిక్ మాట్లాడుతూ తాను



బాల్యం నుండి ఆర్ఎస్ఎస్ సంఘ శాఖకు వెళ్లి తనలో జాతీయభావాలను నింపుకొని ప్రస్తుతం ఎబివిపిలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేస్తున్నానని ఇకపై ఎబీవీపీ కార్యకర్తగా నా బాధ్యతను నిర్వహిర్తిస్తానని నాపై నమ్మకంతో నాకు అప్పగించిన హన్మకొండ జిల్లా సంఘటన కార్యదర్శి కుంట హర్షవర్ధన్, జిల్లా కన్వీనర్ అయిత నిఖిల్‌కు ధన్యవాదములు తెలిపారు.

# అధ్వానంగా మారిన రోడ్లు కల్వర్టుల పరిస్థితులపై నిరసన

## రోడ్లపై ఉన్న గుంతలపై పూలు చల్లి నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు..

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ

టిపిసిసి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అద్వాన ంగా మారిన రోడ్లు కల్వర్టుల పరిస్థితులపై నిరసన తెలుపాలని ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం హన్మకొండ అండ్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం రోడ్లపై ఉన్న గుంతల హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట నిరసన తెలియచేయడం జరిగింది. అనంతరం ర్యాలీగా హన్మకొండలోని 8వ డివజన్ కమార్ పల్లి మార్కెట్లో ఉన్నటువంటి రోడ్లపై గుంతలపై పూలు చల్లి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు తోట వె ంకన్న, శ్రీమాన్ నాయకులు బంక సరళ మాట్లాడుతూ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2.976 కి.మే మేర రోడ్లు మరియు కల్వర్టులు దెబ్బతిన్నాయనీ, మరమ త్తులకు ఇంచుమించుగా రూ.714 కోట్లు అవసరం కావాలని అధికారులు చెప్పిన గాని ఈ టీఆర్ఎస్



ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని, రోడ్లు దెబ్బతిని దుమ్ము కారణంగా ప్రజా ఆరోగ్యానికి నష్టం కలుగుతుందని, అదేవిధంగా గుంతల కారణంగా వాహనాలు పాడై ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. స్థానిక కార్పొరేటర్ అండ్ స్థానిక ఎం.ఎల్.ఎ మార్కెట్లో ఉన్న సమస్యలను ఏ మాత్ర ం పట్టించుకోవడ ం లేదని, ఏరోజు కూడా మార్కెట్లో ఉన్నటువంటి రోడ్లు సైడ్ డ్రైనేజ్‌ల గురి ంచి ఏనాడు పట్టించుకోవడం లేదని స్థానికులు తెలుపడం జరిగింది. ఎం.ఎల్.ఎ ఫండ్ ఎక్కడికి పోతుంది? గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్‌కు వచ్చే ఫండ్ ఎక్కడికి పోతుంది? ప్రజల బాగోగులు మీరు పట్టించుకోరా? సిఎం అండ్ మంత్రులు ఆ ప్రాంతానికి వస్తున్నారు అంటే మీరు రోడ్లపై ఉన్న గుంతలను యుద్ధ ప్రాతిపదికన హుటా హుటిన గుంతలను పూడుస్తారు. ప్రజల ఓట్లు వేసి మిమ్ములను ప్రజాప్రతి నిధులను చేస్తే మీకు ప్రజల గోసలు తెలువడం లేదా? ఎన్నికలు వస్తేనే మీకు ప్రజలు గుర్తుకు వస్తారు, ప్రజల బాగోగులు గుర్తుకు వస్తాయి. అభివృద్ధి గుర్తుకు వస్తుంది. ప్రజలు గమనిస్తు న్నారు. రాబోయే ఎన్నికల్లో మీకు గుణపాఠం చెబుతారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మత్తు వదిలి వెంటనే గుంతల మయమైన రోడ్లు కల్వర్టును వెంటనే మరమత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ యాదవ్, ఎఐసిసి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా ఎస్.సీ డిపార్టుమెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకుష్, తౌటం రవీందర్, నల్ల సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ వ్యతిరేకి మోడీ గో బ్యాక్

### సిపిఐ జిల్లా కార్యదర్శి కె.భిక్షపతి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ



ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా దోచిపెడుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిరంతర ం పెంచుతూ ప్రజలకు గుదిబండగా మారిన మోడికీ తెలంగాణకు వచ్చే హక్కు మోడీకి లేదని హనుమకొండ జిల్లా కార్యదర్శి కె.భిక్షపతి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో చేరుకున్న బయ్యారం స్టీల్ ప్లాంట్ గిరిజన యూనివర్సిటీ మైనింగ్ యూనివర్సిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా వాసుల చిరకాల కోరిక కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఇంతవరకు అతిగా తెలయదని ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మోడీకి తెలంగాణలో అడుగుపెట్టే అర్హత లేదని తెలంగాణ రాష్ట్రంఐ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న మోడీ కన్ను ఇప్పుడు సింగరేణి పై పడిందని ప్రైవేటీకరణ చేసే దురుద్దేశంతో తెలంగాణకు వస్తున్నారని మండి పడ్డారు. మోడీ ఆటలు సాగనివ ్వమని మోడీ పర్యటనకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా నిరసన ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని భిక్షపతి పిలుపునిచ్చారు.

# వరంగల్ ప్రెస్ క్లబ్ పై ఐజేయు జెండా

## -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ

టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా నాయకులు సంఘం సభ్యులు ఐకమత్యంతో కృషిచేసి రానున్న ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ప్రెస్ క్లబ్‌పై ఐజేయూ జెండా ఎగరవేసేందుకు కృషి చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల సభ్యుల సర్వసభ్య సమావేశం హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు విరాహత్ అలీ మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్లలో ఉన్న నాయకులు సంఘ ం సభ్యుల సంక్షేమం విస్మరించి రాజకీయ నాయకులకు అమ్ముడు పోవడం వారి దివాలా కోరు తనానికి నిదర్శనం అన్నారు. సంఘానికి ద్రోహం చేసిన నాయకులకు ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో సభ్యులు గుణపాఠం చెప్పాలన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆదర్శంగా తీసుకొని విజయ బావుట ఎగిరేసేందుకు మన స్పర్ధలు పక్కనపెట్టి ముందుకు సాగా లన్నారు. దశాబ్దాల చరిత్ర ఉన్న సంఘంలో అనుక్షణం సభ్యుల అభ్యున్నతికి కృషి చేసే నాయ కులు ఉన్నారని ఆయన తెలిపారు. మన నాయకులు.. భారీగా చేరికలు.. ఈ సంద ర్భంగా అల్లం సంఘం నుంచి రాష్ట్ర నాయకులు పిన్నా శివకుమార్, గడ్డం కేశవమూర్తి, క్యు న్యూస్ ప్రతినిధి రజిని కుమార్, కి న్యూస్ ప్రతినిధి సిరికొండ భాస్కర్‌రావు, ఇండియన్ ఎక్స్ప్రెస్ పెట్టినది మహేష్, డెస్క్ జర్నలిస్ట్ ప్రతినిధి సూర్య ప్రకాష్ ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుల సమక్షంలో 143 సంఘానికి రాజీనామా చేసి టీయూ డబ్ల్యుఐలో సభ్యత్వం పొందారు. ఈ కార్యక్ర మంలో సంఘం నుంచి ప్రెస్ క్లబ్ అధ్యక్ష అభ్యర్థిగా పోటీలో ఉన్న వేముల నాగరాజు, ప్రదాన కార్యదర్శి అభ్యర్థి బొల్లారపు సదయ్య, కోశాధజకారి రాజేష్, హెచ్జెయు అధ్యక్షులు శంకర్ గౌడ్, జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి,



రాష్ట్ర నాయకులు గాడిపెల్లి మధుగౌడ్, వల్లాల వెంకటరమణ, గుంటి విద్యాసాగర్, కించె కుమారస్వామి, సంగోజు రవి, యాదగిరి, రవీందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ టీవీ మదన్మోహన్, వేణుమాధవ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రావు, ప్రదాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, హనుమకొండ జిల్లా ప్రదాన కార్యదర్శి తోట సుధాకర్, కంకణాల సంతోష్, కోశాధికారి పురుషోత్తం, జిల్లా ఉపాధ్యక్షులు సాయిరాం, నయీమ్ పాషా, వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆడెపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సర్వేను సమగ్రంగా పూర్తి చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



ఈ నెల చివరి నాటికి పోడు భూముల సర్వే పూర్తి చేసి, ప్రతి గ్రామ సభ డివిజన్ సభ, జిల్లా సభలు పూర్తి చేయాలని, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోడు భూపముల సర్వే, దరణి దరఖాస్తులు తదితర అంశాలపై రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి, సీఎస్ సోమేశ్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బంధీ చర్యలు చేపట్టాలన్నారు. దరణి దరఖాస్తులన్న ఎప్పటికప్పుడు పరిష్కరించాలరు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, సీపీ తరుణ్‌జోషి, జిల్లా అటవీశాఖ అధికారి భీమా, ఏజేసీ సంధ్యారాణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ముఖాముఖి కార్యక్రమం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను విని పరిష్కరించేందుకు గత కొన్ని రోజులుగా ముఖాముఖి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం పోచమ్మ కుంటలోని ఫైన్ ఫంక్షన్‌హాల్ వద్ద డివిజన్ల ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు అన్ని విభాగాల అదికారులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. రెండు డివిజన్ల ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వారి నుండి 165 ఫిర్యాదులను స్వీకరించి ఆయా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని చీఫ్‌విప్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు చెన్నం మధు, గుంటి రజిత, శ్రీనివాస్, సోదా కిరణ్, డివిజన్ తెరాస అధ్యక్షులు, ముఖ్య నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎగ్జిబీషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపురం, నవంబర్ 11, ప్రభాతవార్త

ఈ నెల 18 నుండి 20 వరకు హైదరాబాద్‌లో నిర్వహించే ఫోటో ఎగ్జిబీషన్‌ను ప్రతి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ అధ్యక్షులు పడాల మురళి అన్నారు. శుక్రవారం ఖానాపురం మండల కేంద్రంలో ఫోటో ఎగ్జిబీషన్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన డివిజన్ అధ్యక్షుడు మురళి అనంతరం మాట్లాడుతూ రోజు రోజుకు మార్పు చెందుతున్న టెక్నాలజీలో ఫోటో గ్రాఫర్లు నూతన మార్పులను గుర్తించి ముందుకు సాగాలన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే ఫోటో ఎగ్జిబీషన్‌ను సందర్శించి నూతన మెలకువలను నేర్చుకొని వృత్తిలో రాణించాలని సూచించారు. సంఘ సభ్యులకు పది లక్షల ఇన్సూరెన్స్‌తో పాటు గుర్తింపు కార్డులను అందించి



వారికి డివిజన్ యూనియన్ అందగా నిలువను ఉందని డివిజన్ అద్యక్షులు మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మంద కార్తిక్‌గౌడ్, కోశాధికారి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు తడుగుల స్వామి, కమిటీ సభ్యులు జనగాం ప్రవీణ్, కమిటి బాధ్యులు, విష్ణు, మండల కమిటీ అధ్యక్షులు బయ్య శ్యామ్, మండల ప్రధాన కార్యదర్శి కల్లెపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## చెన్నారెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల యువ నాయకుడు క్లస్టర్ బాధ్యుడైన తొగరు చెన్నారెడ్డిని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. చెన్నారెడ్డి నాయినమ్మ అయిన తొగరు కాంతమ్మ(100) శుక్రవారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని కాంతమ్మ మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎంపిపి బాదావత్ విజేందర్, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, టిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సొసైటి చైర్మన్లు సత్యనారాయణరెడ్డి, మురహరి రవి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ సాంబరెడ్డి, మాజీ ఎంపిపిలు వీరారెడ్డి, అశోక్‌లతో పాటు తదితరులు ఉన్నారు. అలాగే బిజెపి నియోజకవర్గ నాయకులు గోగుల రాణాప్రతాప్‌రెడ్డితో పాటు, మండల ప్రధాన కార్యదర్శి బొంత సురేష్, కొనుకటి నవిన్, కాటి హరీష్ తదితరులు చెన్నారెడ్డిని పరామర్శించారు.

## బిజెపి నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని వాయిల్‌తండా గ్రామంలో బాదిత కుటుంబాన్ని బిజెపి నాయకులు శుక్రవారం పరామర్శించారు. తండాకు చెందిన బోడ పంతులు నాయక్ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బిజెపి నియోజకవర్గ నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి తండాకు చేరుకొని పంతులు నాయక్ మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి బొంత సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు జరుపుల ప్రవీణ్, భూక్య లక్ష్మణ్, బోడ నరేష్, హలావత్ రవి, బానోతు దేవా, భూక్య రాజు, రవి ఉన్నారు.

## మున్నూరుకాపు మహిళా కమిటీ ఎన్నిక

ఖానాపురం, నవంబర్ 11, ప్రభాతవార్త



మున్నూరుకాపు రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు జిల్లా కమిటి, నియోజకవర్గ బాధ్యుల సూచనల ప్రకారం శుక్రవారం బుదరావుపేట గ్రామ మున్నూరుకాపు కుల మహిళా కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు గ్రామంలోని మున్నూరుకాపు మహిళలు, సంఘ బాద్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిలుగా దామెరశెట్టి ఉత్తరయ్య, డివిజన్ అధ్యక్షులు సూర్యప్రకాష్, డివిజన్ కన్వీనర్ నాగిశెట్టి ప్రసాద్, నర్సంపేట కన్వీనర్ నూకల కృష్ణమూర్తి, అధ్యక్షులు ఎన్.వెంకటరామ్‌నర్సయ్య, పసునూరి నర్సయ్య, లింగిడి వెంకటన్న, పీ.వెంకన్న, సోమయ్య, సురేష్, మహాలక్ష్మివెంకటనర్సయ్య, కార్యవర్గ సభ్యులు, కులపెద్దలు పాల్గొన్నారు.

## ఎంసిపిఐ(యు) జాతీయ మహాసభలకు తరలిన ప్రతినిధుల బృందం

నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త



ఈనెల 12 నుంచి బీహార్ రాష్ట్రంలో జరగనున్న ఎంసిపిఐ(యు) జాతీయ ఐదో మహాసభలకు వరంగల్ జిల్లాలోని ఎంపికైన ప్రతినిధులు ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పెద్దారపు రమేష్,పార్టీ జిల్లా కార్యదర్శి గోనె కుమారస్వామి నేతృత్వంలో బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా పెద్దారపు గోనె కుమారస్వామి మాట్లాడుతూ ఎంసిపిఐ(యు) జాతీయ మహాసభలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయని దేశంలో నెలకొన్న మతోన్మాద అవినీతికర పాలకులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఐక్యతను ఆకాంక్షిస్తూ ప్రత్యామ్నాయ రాజకీయలను అభివృద్ధి చేసే ందకు ఈ మహాసభలలో చర్చిస్తామని తెలిపారు. మతోన్మాద బూర్జువా భూస్వామ్య పెట్టుబడి దారి పాలకులకు వ్యతిరేకంగా వివధ తరగుతుల ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించి పార్టీ బలోపేతానికి కృషి జరుపుటకు జాతీయ మహాసభలు నిర్ణయం తీసుకుంటాయనీ ఈజాతీయ మహాసభలకు వరంగల్ జిల్లా నుంచి ప్రతినిధులుగా మాతోపాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, కమిటీ సభ్యులు నర్ర ప్రతాప్, మంద రవి, కుసుంబ బాబురావు, నాగేల్లి కొమురయ్య, గడ్డం నాగార్జున, నర స ంపేట డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజా సాహెబ్‌లతో పాటు మరికొందరు వెళ్లినట్లు తెలిపారు.

## తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలకు ఫ్యాన్ల బహుకరణ

నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల పాఠశాల నందు అబ్దుల్ కలాం ఆజాద్ 134వ వార్షికోత్సవం మైనార్టీ వెల్ఫేర్ డే సందర్భంగా ఇప్పటికే ఎన్నో సామాజిక కార్యక్రమాలలో ముందు వరుసలో ఉన్న చెన్నారావుపేట గ్రామ వాస్తవ్యులు మండల యువనాయకులు కంది కృష్ణచైతన్య రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తనవంతు సహాయంగా 20 ఫ్యాన్లను శుక్రవారం ప్రిన్సిపాల్‌కి బహుకరించడం జరిగింది.అనంతరం ప్రిన్సిపాల్ నీలిమదేవి మాట్లాడుతూ మేము అడగగానే స్పందించి మానవతా హృదయంతో పాఠశాలలో డోనేట్ చేసిన కంది కష్ణచైతన్య రెడ్డికి నా తరుపున మా పాఠశాల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు జడ్పి కో ఆప్షన్ మహమ్మద్ రఫీ, కౌన్సిలర్లు గోల్య నాయక్, శ్రీదేవి, ఉపాధ్యాయినులు, సాధు నర్సింగరావు, నర్మెట యాదగిరి, జంగిలి కిరణ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి

నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 134వ జయంతి అండ్ జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నర్సంపేట శాఖా గ్రంథాలయంలో వారి ఫోటోకు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్లు పుట్టపాక కుమారస్వామి, రాజేశ్వర్ గౌడ్, పాఠకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దుగ్గొండిలో... మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో అబ్దుల్ కలాం అజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాలు పనిచేశారన్నారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయనిరాకరణ ఉద్యమం చేశారన్నారు. ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని పది సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించారన్నారు. ఇతనిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాజు, సుకుమార్, శోభారాణి, సురేష్, కోటి, కిరణ్, రమేష్, బీషీర్, సుభాష్, కర్ణాకర్, కృష్ణమూర్తి, సునిత, అనిత, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



## పోడు భూముల క్షేత్ర సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఖానాపురం, నవంబర్ 11, ప్రభాతవార్త

ఖానాపురం మండలంలో నిర్వహించిన పోడు భూముల సర్వేలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అధికారులతో కలిసి ఫీల్డ్ విజిట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని అశోక్‌నగర్, చిలకమ్మతండా, దబ్బీర్‌పేట, ఆసరవెల్లి, కొ ండాపూర్, గ్రామాలలో నిర్వహిస్తున్నటువంటి పోడు భూముల సర్వేలో భాగంగా ఫారెస్ట్, రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు, స్థానిక సర్పంచ్‌లు, ఏఫ్ఆర్సీ కమిటీ, ప్రజాప్రతినిధులతో కలిసి నేడు క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమం త్రి కేసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పోడు చేసుకున్నటువంటి రైతులకు వారు చేసుకునేటువంటి దరఖాస్తుల ప్రకారం ప్రతి గ్రామంలో ఏర్పాటు





చేసిన ఎఫ్ఆర్‌సి కమిటీ సారథ్యంలో స్థానిక అధికారులతో ఈ సర్వే నిర్వహించబడుతుంది. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 60 శాతం వరకు పోడు భూములపై సర్వే పూర్తయింది. శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన అధికారులచే ఈ సర్వే నిర్వహించబడటం జరుగుతుంది. పోడు భూముల సమస్య అనగానే వరంగల్ జిల్లాలో గుర్తుకు వచ్చేది నర్సంపేట నియోజకవర్గం దాదాపుగా 22వేల పైచిలుకు ఎకరాలకు సంబంధించి 7450 మంది పైచిలుకు రైతులు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఆ దరఖాస్తులకు సంబంధించి రైతుల వారిగా రికార్డులను పరిశీలన చేస్తూ రైతులు సూచించిన హద్దుల ప్రకారం అధికారులు వాళ్లకు ఇచ్చినటువంటి యాప్‌లో అక్షాంశాలు, రేశాంశాల ఆధారంగా రైతు యొక్క భూమికి సంబందించిన మొత్తం వివరాలను నమోదు చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు గ్రామస్తులు అందరు సమన్వయంతో ఈ సర్వేను కొనసాగించాల్సిందిగా కోరారు. ఈ ఫీల్డ్ విజిట్‌లో ఎమ్మెల్యేతో పాటు ఓడీసీఎంఎస్ చైర్మన్, డీటీడీవో, డీఆర్వో, తమసీల్దార్, ఎంపిడివోలు, ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఫారెస్ట్ అండ్ రెవిన్యూ అధికారులు ఇతర ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మైనార్టీ స్కూల్‌లో అబుల్ కలాం అజాద్ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన ములుగు ఎంఈఓ సామల శ్రీనివాస్ టిఎస్‌మెస్సా రాష్ట్ర కార్యదర్శి సర్వర్ అహ్మద్

*ములుగు, నవంబర్ 11, (ప్రభాతవార్త) :*

అబుల్ కలాం అజాద్ 114 వ జయంతి వేడుకలను ములుగు మండలం దేవగిరిపట్నం మైనార్టీ బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ అతియా సుల్తానా అధ్యక్షతన శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవాలకు ఎంఈఓ సామల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశం మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రిగా ఎంతో సేవ చేసిన కలాం అజాద్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. కలాం చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. టిఎస్‌మెస్సా రాష్ట్ర కార్యదర్శి ఎమ్డీ సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మైనార్టీ గురుకులంలో చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతున్నారని ఆయన పేర్కొన్నారు. కాగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆర్ట్స్ గ్యాలరీని తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, సర్వర్ అహ్మద్ లు టీచర్లను శాలువాతో మెమొంటో అందజేసి, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## రామగుండంలో మోడీ సభను విజయవంతం చేయాలి

### బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి

*ములుగు, నవంబర్ 11, (ప్రభాతవార్త) :*

రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రజలకు అంకితం చేసేందుకు ఈ నెల 12 శనివారం వస్తున్న మోడీ సభకు ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు మేలు చేసే ఎరువుల ఫ్యాక్టరీని సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తుందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం కృషి చేస్తుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం విమర్శలు చేస్తూ అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర క్రిష్ణవేణి నాయక్, పార్లమెంటు కో కన్వీనర్ తక్కళ్లపల్లి దేవేందర్ రావు, జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి, నాయకులు కొత్త సురేందర్, అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, లక్ష్మణ్, గంగుల రాజ్ కుమార్, మైకాని మహేందర్, భూమా నరేష్, ప్రవీణ్, నాగసాయి, మహేష్, సుమన్, చేరాలు జగదీష్ తదితరులు ఉన్నారు.



## విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలి

### ఏఎంఓ సుదర్శన్ రెడ్డి

*వెంకటాపూర్, నవంబర్ 11, (ప్రభాతవార్త) :*

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ బద్దం సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేట, బూర్గుపేట, పాలంపేట, నర్సాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పాఠ్యప్రణాళికలు, వార్షిక యూనిట్ ప్రణాళికలను పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల గణితంలో చతుర్విధ ప్రక్రియలను, అభ్యసన సామర్థ్యాలను రాబట్టుటకై ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. ఇంటింటా చదువుల పంట హోం లెర్నింగ్ ప్రోగ్రాం తిరిగి ప్రారంభించడం జరిగిందని చాట బాత్ ద్వారా ప్రతి వారం విద్యార్థులకు తెలియజేయాలని తెలిపారు. కాగా ఉపాధ్యాయుల హాజరు మరియు విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని తెలుసుకొనుటకు పాఠాలు చదివించారు. ఆయన వెంట డీఆర్పీ కోకిల శ్రీరంగం, సిఆర్పీ గుగులోతు దేవేందర్, ప్రధానోపాధ్యాయులు రాందేవ్, రమేష్, పూర్ణిమా, శ్రీనివాసాచారి, మంజుల, కవిత, విమల, మధుసూదన్, యాకయ్య,



## కల్లు గీత కార్మికులను బహిష్కరణ చేయడం సరికాదు

*ములుగు, నవంబర్ 11, (ప్రభాతవార్త) :*

జక్రాన్ పల్లిలో కల్లు గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసిన గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిజామబాద్ జిల్లా జక్రాన్ పల్లి గ్రామంలో గీత కార్మికులు గ్రామాభివృద్ధికి డబ్బులు ఇవ్వలేదని 80 గౌడ కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేయడం సరికాదని ఆయన అన్నారు. జిల్లా పోలీస్ అధికారి విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెజికెఎస్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, పట్టణ గౌడ సంఘం నాయకులు పులి ప్రకాశ్ గౌడ్, బుర్ర వేణుగౌడ్, జక్కు రాజు గౌడ్, నరసయ్య గౌడ్, నరేష్ గౌడ్, రాములు గౌడ్, కనకయ్య గౌడ్, శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

*ములుగు, నవంబర్ 11, (ప్రభాతవార్త) :*

నెల 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుపుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సమాజం విజ్ఞానదాయక సమాజంగా ఎదగాలంటే గ్రంథాలయాలు అవసరమైని తెలిపారు. ప్రతి ఒక్కరు రోజులో కనీసం ఒక గంటసేపు పుస్తక పఠనం చేయాలని అన్నారు. 14 వ తేదీ నుండి పలు కార్యక్రమాలు జరుగుతాయని ఉదయం 11 గంటలకు గ్రంథాలయ పితామహుడు డా.ఎస్సార్ రంగనాథన్ ను స్మరించటం, 12 గంటలకు చిత్రలేఖనం పోటీ అంశం జాతీయ పక్షి జంతు పరిరక్షణ ఆరో తరగతి నుండి ఎనిమిదో తరగతి విద్యార్థులకు మాత్రమేనని తెలిపారు. 15 వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు పుస్తక ప్రదర్శన, 16 వ తేదీన వక్తృత్వ పోటీలు అంశం పచ్చదనం పరిశుభ్రత, 17 వ తేదీన వ్యాసరచన పోటీ అంశం గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు, 18 వ తేదీన క్విజ్ పోటీ ఉదయం 11 గంటలకు అదేవిధంగా 19 వ తేదీన మహిళా దినోత్సవం 11 గంటలకు వ్యక్తిత్వం పెంపొందించడంలో మహిళలతో గ్రూప్ చర్చ, 20 వ తేదీన వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## అభివృద్ధి పథంలో నర్సాపూర్ పీఏసీఎస్

### డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్

*వెంకటాపూర్, నవంబర్ 11, (ప్రభాతవార్త) :*

పీఏసీఎస్ నర్సాపూర్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చైర్మన్, డీసీసీబి డైరెక్టర్ మాడ్గుల రమేష్ అన్నారు. రైతులకు ప్రభుత్వానికి వారధిగా



ఉంటూ రైతులకు సేవలందిస్తుందని ఆయన తెలిపారు. 2020 మార్చి నెలలో తాను చైర్మన్‌గా ఎన్నికైనప్పటి నుండి రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, రైతులకు రుణాలు ఇస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతున్నానని ఆయన అన్నారు. రైతులకు ఎరువులు, మందు కట్టలు సకాలంలో పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కంటే ప్రస్తుతం సంఘం 13 మంది డైరెక్టర్లు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంలో రైతులు సబ్బాని రాంచందర్, సూత్రపు కర్ణాకర్, అజ్మీర ప్రమీల, శ్రీనివాస్ నాయక్, జానపట్ల సంపత్, గాజుల రాజనర్సయ్య పాల్గొన్నారు.

## మోడీసభకు భారీసంఖ్యలోతరలిరావాలి

*పాలకుర్తి, నవంబరు11 (ప్రభాతవార్త) :*

రామగుండంలో 6200కోట్ల రూపాయలతో గతంలో మూతబడిన ఫ్యాక్టరీని పునరుద్దరించి శనివారం రోజున జాతికి అంకితం చేయడానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి రైతులు భాజపా కార్యకర్తలు ఘనంగా ఆహ్వానం పలుకాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలోని శివం గార్డెన్‌లో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ గతంలో రైతులు యూరియాకొరకు చెప్పులను లైన్‌లో పెట్టారని అన్నారు. అటువంటి పరిస్థితి నుంచి ఈరోజు తెలంగాణ మాత్రమే కాకుండా పక్కరాష్ట్రాలకు కూడా కావాల్సినంత యూరియాను ఒకబస్తా అని కేవలం 270లకు మాత్రమే ఇస్తున్న ఘన చరిత్ర బీజేపీదేనన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, నిరంజన్, పట్టణ అధ్యక్షుడు దుంపల సంపత్, సోమేశ్వర్ పాల్గొన్నారు.

# మున్సిపాల్టీ నిధులు నీటిపాలు

## నాణ్యత లేకుండా సైడ్‌డ్రెయిన్ నిర్మాణం

## అధికారులు ఆదేశించినా పెడచెవిన పెడుతున్న కాంట్రాక్టరు

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త :** ప్రభుత్వం నుండి మంజూరయ్యే నిధులతో పాటు మహబూబాబాద్ మున్సిపాల్టీకి ప్రజలు కష్టపడి చెల్లిస్తున్న పన్నులతో పట్టణాభివృద్ధికి అధికారులతో పాటు పాలకమండలి పాటుపడుతుంది. ఈ క్రమంలోనే మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు శనిగపురం ప్రాంతంలో ఇటీవల మున్సిపాలిటీ నిధుల నుండి మంజూరైన సుమారు 15 లక్షలతో ప్రధాన రహదారి ప్రక్కన సైడు కాలువ నిర్మాణం చేపడుతున్నారు. అయితే సైడు కాలువ నిర్మాణ పనులను చేపడుతున్న కాంట్రాక్టరు ప్రభుత్వ జీవో ప్రకారం పనులు చేపట్టకుండా నాణ్యత లేకుండా కాలువ నిర్మాణం చేపట్టటంతో పెచ్చులుగా ఊడిపడడం వలన ఆ స్థానంలో మళ్ళీ సిమెంటు వేసి నిర్మాణం చేస్తున్నారు. ఇక్కడ ఏమిటంటే అసలు కాలువ నిర్మాణ సమయంలో ముఖ్యంగా ఇసుకతో పాటు కంకర, సిమెంటు ఈ మూడింటిని కలిపి అప్పుడు అధికారుల సూచనల ప్రకారం కాలువ నిర్మాణం చేపట్టాలి. కానీ సదరు కాంట్రాక్టరు తన ఇష్టారాజ్యంగా కంకర, ఇసుక కలపకుండా కంకర నుండి వచ్చే పొడిని తీసుకువచ్చి దానిలో అనుకున్నంత సిమెంటు కలపకుండా కొద్దిపాటి సిమెంటు కలిపి సైడు కాలువ నిర్మాణాన్ని చేపడుతున్నారు. అసలు ఇలాంటి పొడిని కాలువ నిర్మాణానికి ఉపయోగించకూడదని జీవోలో ఉన్నప్పటికీ అలాంటి పట్టింపు లేకుండా ఇష్టారాజ్యంగా సదరు కాంట్రాక్టరు అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ కాలువ నిర్మాణ పనులను చేపడుతున్నారు. దీంతో వార్డు ప్రజలు ఈ కాలువ నిర్మాణ పనులు నాణ్యత లేకుండా చేపడుతుండగా ఇది ఎక్కువ రోజులు కూడా ఉండదని భారీ వర్షాలు వస్తే ఈ కాలువ వర్షపు నీటికే కొట్టుకుపోతుందని, ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలక మండలి ప్రత్యేక చొరవ చూపి నాణ్యత లేకుండా కాలువ నిర్మాణం చేపడుతున్న సదరు కాంట్రాక్టరుపై చర్యలు తీసుకొని నిధులు



మంజూరు కాకుండా చూడాలని, కాలువ నిర్మాణాన్ని నాణ్యతతో చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### కాలువ పనులను పరిశీలిస్తాం

### మున్సిపల్ డిఈ ఉపేందర్

ఇటీవల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు శనిగపురంలో సుమారు 15 లక్షలతో చేపడుతున్న సైడు కాలువ నిర్మాణ పనులలో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటాం. పనులను పరిశీలించి నాణ్యతతో చేపట్టే విధంగా కృషి చేస్తాం.

---

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాకను దృష్టిలో ఉంచుకొని కేంద్రాలను తక్షణం ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఐకెపి ఆధ్వర్యంలో 62, పిఎసిఎస్ ఆధ్వర్యంలో 153, ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో 3, మెప్మా ఆధ్వర్యంలో 2 జిసిసి ఆధ్వర్యంలో 14 కేంద్రాలను ఏర్పాటు చేయుటకు ఆదేశాలు జారీచేశారన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి విద్యుత్ సరఫరా, త్రాగునీరు, టార్పాలిన్, గన్ని బ్యాగులు కొరత రాకుండా ముందస్తుగా సిద్దంగా ఉంచుకోవాలన్నారు.



తొర్రూరు, పెద్దవంగర, దంతాలపల్లి, తదితర మండలాలల్లో ధాన్యం ముందుగా వస్తున్నందున కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లో ధాన్యం కొనుగోలుపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, సహకార శాఖాధికారి ఖుర్షీద్, డీఆర్‌డిఎ అదనపు పిడి వెంకట్, మార్కెటింగ్ అధికారి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

---

# దేశాన్ని విచ్చిన్నం చేయడమే బిజేపీ లక్ష్యం. ఎమ్మెల్యే సీతక్క

## డబుల్ బెడ్‌రూం ఇల్లు నిర్మించడంలో ప్రభుత్వం విఫలం

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

## ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన సీతక్క

**మంగపేట నవంబర్11, ప్రభాతవార్త**

దేశాన్ని విచ్చిన్నం చేయడానికి బిజేపీ కుట్రలు పన్నుతుందని వచ్చే ఎన్నికల్లో బిజేపీకి బుద్ది చెప్పాలని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అరాచక పాలన సాగిస్తున్నారని ఇద్దరు పాలకులు ఒక్కటే నని వారికి ఓటుతో బుద్ది చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క హెచ్చరించారు. మంగపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ విస్రృత స్థాయి కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి సీతక్క ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సీతక్క మాట్లాడుతూ రాబోయో ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలని గ్రూపులను సహించేది లేదని సీతక్క హెచ్చరించారు. దేశంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మెధీ, కేసీఆర్ 8యేండ్ల పాలనలో ఒక్క పేదవానికి న్యాయం జరగలేదని విమర్శించారు తెలంగాణాలో కరెంట్ చార్జీలు, బస్సు చార్జీలు పెంచి సామాన్యులకు జేబులకు చిల్లుపెడుతున్నారని, తెలంగాణాలో అధికారంలోకి వస్తే ధళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని, ధళితులకు 3ఎకరాల భూమి ఇస్తామని, కేజీటూ పీజీ ఉచిత నిర్బంధ విద్య అమలు చేస్తామని, ఇంటికో ఉధ్యోగం, నిరుధ్యోగ భృతి, 100పడకల వైధ్యశాలలు, ఏక కాలంలో రైతులకు 1లక్ష ఋణమాఫీ, 2పడకల గదులతో కూడిన ఇల్లు, గిరిజన, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్‌లు, పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఎన్నికల సమయంలో అనేక హామీలను ఇచ్చిన సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈహామీలను మర్చిపోయి మళ్ళీ అమలు చేయలేని హామీలు ఇస్తూ ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని, వారిని మభ్య పెడుతున్నారని సీతక్క ఘాటుగా విమర్శించారు. అటు చూస్తే పీఎం మోధీ కార్పోరేట్ కంపెనీలతో కుమ్మక్కై దేశ సంపదను దోచిపెడుతున్నారని, పేద ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని ఇదే విధంగా మనం చూస్తూ ఉంటే నడిస్తే ట్యాక్స్, కూర్చుంటే ట్యాక్స్ వేస్తారని విమర్శించారు. దేశంలో పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్ ధరలను నిత్యం పెంచుతూ నిరు పేదలను ఇంకా దయనీయంగా చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న విధానాలతో రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, వేతన జీవులు, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిస్థితి దయనీయంగా మారుతుందని మెధీకి చెందిన 4గురు, 5గురు మిత్రులకు మాత్రమే దోచి పెడుతున్నారని సీతక్క తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇరుకైన ఇంట్లో ఆలుమగల కాపురం చేయడం కష్టం అల్లుడూ బిడ్డా వస్తే కష్టం తలదాచుకునేలా గత ప్రభుత్వాలు ఇరుకైన ఇళ్ళు పేదలకు ఇచ్చిందని టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ప్రతీ పేవాని కళ డబుల్ బెడ్‌రూం ఇళ్ళు నిర్మించి ఇస్తామని 2014, 2018ఎన్నికల ప్రచార సభల్లో మీరు ఇచ్చిన మాటా వాస్తవం కాదా అని సీతక్క ప్రశ్నించారు. అల్లుడు బిడ్డా వస్తే ఎక్కడ పడుకోవాలె అందుకే డబుల్ బెడ్‌రూం ఇళ్ళుకట్టిస్తా ఇక్కడే కూర్చుని నాలుగు నెలల్లో పూర్తి చేపిస్తానని అప్పుడు వస్తే నాకు కోడిని కోయాలే, కల్లు తెచ్చి దావత్ ఇవ్వాలే అంటూ జనవరి11, 2015ఓరుగల్లు సభలో హామీ ఇచ్చిన మాట మరచిన కేసీఆర్ మాటల మరాఠి అని ఆయనకు ప్రజలు బుద్ది చెప్పాలని సీతక్క పిలుపు నిచ్చారు. ఈసమావేశంలో ఎస్టిసెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆక రాధాక్రిష్ణ, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయూభ్‌ఖాన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మీ, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పూజారి సురేందర్, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీగొండ కాంతారావు, బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు, పార్టీ సీనియర్ నాయకులు చిటమట రఘు, గద్దల నవీన్, మద్దిపాటి శేషు, ఉజ్వల్, కోడం బాలక్రిష్ణ, ధూళిపాళ్ళ బాలక్రిష్ణ, కొంకతి సాంబశివరావు, తదితరులు పాల్గోన్నారు.




---

## మినీ టెక్స్‌టైల్ పార్క్‌కు

# కేటీఆర్‌చే శంకుస్థాపన

## విద్య, వైద్యం, ఉపాధికల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**జనగామ, ప్రభాతవార్త :**

కొడకండ్లలో మినీ టెక్స్‌టైల్ పార్క్‌కు కేటీఆర్ చేతులమీదుగా శంకుస్థాపన జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఈ మేరకు వారి సమయంకోసం వేచి చూస్తున్నామన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాల్లో వేర్వేరుగా నిర్వహించిన దళితబంధు సమీక్షలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగావకాశాలపై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. కేజీ టు పీజీ ఉచిత విద్యలో భాగంగా అన్ని స్కూల్స్‌ని ప్రైవేటుకు ధీటుగా బాగుచేసేందుకు మనబడి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఆరువేల కోట్ల వ్యయంతో ఈ పనులు మొదలయ్యాయని చెప్పారు. అలాగే ప్రపంచ పోటీని తట్టుకునే విధంగా ఆంగ్ల మాధ్యమానికి తెలుగుమీడియం స్కూల్స్‌ని మార్చారన్నారు. మరోవైపు అన్నివర్గాల ప్రజలకోసం గురుకుల పాఠశాలలు, కాలేజీలను ప్రారంభించారని తెలిపారు. అలాగే ప్రాథమికస్థాయి నుంచి వైద్య రంగాన్ని అభివృద్ధిచేస్తూ జిల్లాకో మెడికల్ కాలేజీని పెట్టి వైద్యరంగాన్ని అందరికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మన సీఎందేనన్నారు. ఆ విధంగా సీఎం కేసీఆర్ జనగామకు మెడికల్ కాలేజీని మంజూరు చేశారని, ఇదే క్రమంలో మంజూరైన మహబూబాబాద్ మెడికల్‌కాలేజీ ప్రారంభానికి సిద్దంగా ఉందన్నారు. అలాగే మినీ టెక్స్‌టైల్ పార్క్‌ను త్వరలోనే మంత్రి కేటీఆర్ చేతులమీదుగా శంకుస్థాపన చేయిస్తామని మంత్రి ప్రజల హర్షధ్వానాల మధ్యప్రకటించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రభుత్వం సీఎం కేసీఆర్ మన రాష్ట్రంలోనే దళితబంధు పథకం అమలు చేస్తున్నారని, మూడేళ్లలో అందరికి దళితబంధు లబ్ధి చేకూరేలా చేస్తున్నామని తెలిపారు. దశలవారీగా అందరికి దళితబందు ఫలితాలు అందేలా చేస్తామని తెలిపారు. దళితబంధు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా క్లస్టర్ల వారీగా విభజన చేసి లాటరీ తీసి లాటరీలో వచ్చిన క్లస్టర్‌లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిధులను అందేలా చేయాలని మంత్రి సూచించారు. ఇందుకు దళితులంతా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ప్రస్తుతం లబ్ధిదారుల ఎంపిక తరువాత ప్రభుత్వం నుంచి అందే నిధులను బట్టి వేగంగా వెంటనే నిధులను దళితులకు అందచేస్తామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్, డీఏఓ వినోద్‌కుమార్, డీసీఎస్‌వో రోజారాణి, డీసీవో కిరణ్‌కుమార్, డీఎం సంధ్యారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, దళితులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రం

## నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి

**కొడకండ్ల, నవంబరు11 ప్రభాతవార్త :**



పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలం రావన్నగూడెం శివారుసర్పంచ్ తండాలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అంగన్‌వాడీ కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లను టీచర్లుగా, ఆయాలను హెల్పర్లుగా గుర్తించి వారి జీతాలను పెంచి దేశంలోనే అత్యధికంగా ఇస్తున్నది తెలంగాణలోనేనని అన్నారు. తెలంగాణ వచ్చాకే వారికి గౌరవ వేతనంతోపాటు వేతనాలు పెరిగాయన్నారు. గతంలో జీతాలు పెంచామని అడిగితే, గుర్రాలతో తొక్కించిన ప్రభుత్వాలు కూడా ఉన్నాయని తెలిపారు. అంగన్‌వాడీలు ప్రాథమిక చదువుకంటే ముందే అటు తల్లులకు, ఇటు పిల్లలకు కూడా చదువు, ఆరోగ్యకేంద్రాలుగా కూడా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కళ్యణ లక్ష్మి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన అరూరి



**హసన్‌పర్తి నవంబర్ 11ప్రభాతవార్త:** హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన 4గురు కళ్యాణ లక్ష్మి అబ్ధిదారులకు 4 లక్షల464 రూపాయల విలువగల చెక్కులను, అలాగే ఇద్దరు ముఖ్యమంత్రి సహయ నిధి లబ్ధిదారులకు 98వేల 500రూపాయల చెక్కులను తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పవపిణి చేశారు. ఈ సందర్భాంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో అసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ సహయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు వివాహల భారం తగ్గుతుందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్ధికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రైతులను రాజును చేయడంమే కేసీఆర్ లక్ష్యం

**ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**రైతులు మధ్య దళారుల చేతిలో మోప పోవద్దు**

**ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంచిన ఎమ్మెల్యే రాజయ్య**

**ధర్మసాగర్ నవంబర్ 11ప్రభాతవార్త:**

ప్రతి గింజను రాష్ట్ర పభుత్వమే గొనుగోలు చేస్తుందని రైతును రాజును చేయడమే కెసిఆర్ లక్ష్యమని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దపెండ్యాల గ్రామ శివారులో పిఎసిఎస్ ఆద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి నిమ్మ కవిత అధ్యక్షతన పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డితో కలిసి స్థానిక వరిధాన్యం ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతి అని రైతులు ఎవరూ ఆందోలన పడవద్దని, మద్య ధలారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభత్వమే కొనుగోలు చేస్తుందని కెసిఆర్ ఉన్నంత కాలం తెలంగాణ రైతాంగం ఎవరి మాటు నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచన ఆకారపు అన్నమ్మ, ఎవో పద్మ, వరంగల్ మార్కెట్ వైసన చైర్మన్ కాలేరు కరంచంద్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునిగాల రాజు, ఎంపిటిసీ ఆకారపు నాగయ్య, పలు గ్రామాల రైతులు, టిఆర్‌స్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరుకాపు సోదరులారా టీఆర్ఎస్ మాయలో పడొద్దు

**దేశ వ్యాప్తంగా ఈడి, ఐటి శాఖలకు, కులం, మతం ఉండదు**

**బిజేపి నాయకులు గంట రవి కుమార్**



**వరంగల్ నవంబర్ 11ప్రభాతవార్త:** అవినీతీ నుండి కాపాడుకోవడం కులాన్ని అడ్డు పెట్టుకోవడం సిగ్గు చేటని బిజేపి రాష్ట్ర నాయకుడు గంట రవి కుమార్ అన్నారు. ఐటి దాడులకు నిరసనగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అధ్వర్యంలో దేశ ప్రధాని దిష్టి బోమ్మ దగ్ధం చేయడం పై ఆయన ఓ ప్రకటన విడిదల చేసారు. దేశ వ్యాప్తంగా ఈడి, ఐటి శాఖలకు కులం, మతం ఉండదు. గంగుల కమలాకర్ ఇంటిపై ఈడి, ఐటి శాఖకు దాడులు చేసే కొందరు దుర్మార్గంగా, ప్రధాని నరేంద్ర మోడీ దిష్ట బొమ్మలు దహనం చేయడం సిగ్గుచేటున్నారు. ఈడి, ఐటి శాఖల సోదాలను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ రాజాకీయం చేయడం హ్యాస్పందంగా ఉందన్నారు. గ్రానైట్ వ్యాపారంలో విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే అభియోగాలతో ఈడి, ఐటి అధికారులు ఈ సోదాలు చేసింది. ఇవి ఒక్క మంత్రి ఇంటికే పరిమితం కాలేదు, గ్రోనైట్ వ్యాపారంతో సంబంధం ఉన్న వారి ఇళ్లల్లో , కార్యాలయాల్లో జరిగాయి. అనేక ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారం చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్ కుటుంబంపై గతంలోనే అనేక ఆరోపణలు వచ్చాయని, వీటి పైన విచారణలు కూడా కొనసాగుతుందని గుర్తు చేశారు. రాజ్యాంగబద్దమైన వ్యవస్దలను అడ్డుకునే కుట్రల్లో భాగమే టీఆర్ఎస్ నిరసనలుగా అభివర్ణించారు. ఎంత మాత్రం క్షమార్హ్వ కాదనీ, మున్నూరు కాపులు టీఆర్ఎస్ నాయకుల మాయలో పడొదని హితువు పలికారు. విచారణ సంస్థలకు కుల మత భేదాలు ఉండవనే సత్యం ఆ నాయకులకు తెలియక పోవడం విచారకరమని పేర్కొన్నారు. కొందరు పైసలకు, పదవులకు, కాంట్రాక్టులకు అమ్ముడుపోయి తామే కుల సంఘాలకు ప్రతినిధులం అన్నట్లు ప్రవరిస్తూ మున్నూరుకాపులను పక్కదొవ పట్టిస్తున్నారు.

## ఎ.బి.వి.పి నగర కార్యదర్శిగా ఆరేపల్లి సుజిత్



**వరంగల్ నవంబర్ 11ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ మహానగరంలో సామ జగన్ మెహన్ స్మారక భవన్లో నగర మహ సభలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పెద్ధలు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. రాజేందర్ పాల్గొని నూతన నగర కమిటిని ఎన్నుకొని ఆరేపల్లి సుజిత్ ను నగర కార్యదర్శిగా ప్రరటించారు. ఈ సందర్బంగా ఆరేపల్లి సుజిత్ మాట్లాడుతూ తనలో జాతీయబావలను నింపుకొని ప్రస్తుతం ఎబివిపి లో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేసానని, నాపై నమ్మకం తో మహనగర కార్యదర్శిగా నియమించిన విద్యార్థి పరిషత్ పెద్దలకు కార్యకర్త మిత్రులకు ధన్యవాదములు .

## కరీంనగర్ ఎంపీకీ ధన్యవాధాలు

**-మండల బీజేపి నాయకులు**

**భీమదేవరపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త**



మండల అభివృద్ధికి సహకరిస్తున్న కరీంనగర్ ఎంపీకి మండల బీజేపి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం కరీంనగర్ ఎంపీ నివాసంలో జిల్లా బీజేపి పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల కుమార్ గౌడ్ మండల బీజేపి పార్టీ అధ్యక్షులు పృధ్వీరాజ్ గౌడ్ ఎంపీని హృదయపూర్వకంగా కలిసి మండల అభివృద్ధి పనుల కోసం రూ. కోటి కేటాయించారు. జిల్లా అధికారులు అభివృద్ధి పనులను అడ్డు కోవద్దని కోరగా వెంటనే అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని మండల అభివృద్ధి కోసం ఎంపీ బండి సంజయ్ సహకరించడంతో బీజేపి నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెం సదానందం బొల్లంపల్లి శ్యాం తదితర బీజేపి నాయకులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ కు శుబాక్షాంక్షలు తెలిపిన టీఎన్జీవో నాయకులు

**వరంగల్ నవంబర్ 11ప్రభాతవార్త:**

వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులై వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ పదవి బాధ్యతలు చేపట్టిన అశ్విని తనజెవాక్ డే ఐ.ఎ.యస్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభక్షాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా జిల్లా అధికారులకు టీఎన్జీవో సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని రామ్‌కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి గాజ వేణగోపాల్, పరిపాలన అధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షుడు గద్దెల రాజు, సిటీ అధ్యక్షులు వెలిశాలరాజు, ఎం.జి.ఎం అధ్యక్షులు రవికుమార్, జాల్లి నాయకులు గణేశ్, గజ్జెల కుమార్ తదితరులు కలిసి శుభాక్షాంక్షలు తెలిపారు.



## సర్పంచ్‌ల ఫోరం జిల్లా కోశాధికారిగా బూర్గుల రామారావు

**ఎల్కతుర్తి, నవంబర్ 11, ప్రభాతవార్త**



మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ భూర్గుల రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అబ్బు ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మండల సర్పంచ్‌ల అధ్యక్షులు ఏకమై కమిటీ వేసుకోవడం జరిగిందని తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేస్తున్న క్రమంలో గ్రామస్థాయి మండల స్థాయి సంబంధించిన సర్పంచ్‌లకు పనులు చేసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా బిల్లులు చెల్లించడంలో కొంత జాప్యం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి అన్నారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు భూర్గుల రామారావు మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా స్థాయి సర్పంచ్‌లకు మండల స్థాయి సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎల్కతుర్తి మండల అధ్యక్షులు బూర్గుల రామారావు కోశాధికారిగా ఎన్నికైనందున గ్రామ టీఆర్ఎస్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వారిలో రవీందర్ గౌడ్ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్, సీనియర్ నాయకులు అల్లకొండ రాజు, వెంకటేష్ యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, బోర్డు మెంబర్ వై.స్వామి, వైస్ ఎంపీపీ నగేష్, గోపాల్‌పూర్ సర్పంచ్ మాచి పెద్ది భాస్కర్ రావు ఎంపీటీసీ యశోద రాజేశ్వర్ రావు, చింతలపల్లి సర్పంచ్ కుడితాడి అనిత రాజు, ఇందిర నగర్ సర్పంచ్ కడారి రమ ప్రసాద్ పైండ్ల తిరుపతి రెడ్డి గుండా ప్రతాప్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మండల శాఖ టీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## 13న కాకతీయ ప్రీమియర్ కబడ్డీ పోటీలు

**భీమదేవరపల్లి, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో కాకతీయ ప్రీమియర్ కబడ్డీ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నామని మండల కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి గౌడ్ తెలిపారు. ఈ నెల 13న భీమదేవరపల్లి మండల కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేపీఎల్ సీజన్ 2 కబడ్డీ పోటీల్లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా 100 మంది క్రీడాకారులు 20 మంది అఫీషియల్స్ పాల్గొంటారని ఈ పోటీలకు ముఖ్యఅతిథులుగా జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు చైర్మన్ తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎండీ అజీజ్ ఖాన్ ప్రెసిడెంట్ సారంగపాణి స్థానిక సర్పంచ్ సాతూరి స్వాతి నాగరాజ్, ఎంపీటీసీ సాతూరి రమ ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ సీనియర్ క్రీడాకారులు ఎస్ రవీందర్ ఏ.శ్రీనివాస్, కరుణాకర్ జోన్ కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ సునీల్ కుమార్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా మండల కమిటీ అసోసియేషన్ చైర్మన్ మాచర్ల కుమార్ తెలిపారు.

## పోలీసుల విశ్వాసం అమ్మకు సహాయం

**ఎల్కతుర్తి, నవంబర్ 11, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ ఎం. వెంకన్న ములసమ్మ ఏడుస్తున్న విషయాన్ని గమనిస్తూ మనోధైర్యాన్ని నింపారు. రెండు సంచులు బ్యాగులు పోయిన విషయాన్ని అమ్మ పోలీస్ స్టేషన్‌లో వివరించాన ఎస్సై పరమేష్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఉన్న సిసి కెమెరాలని ఓపెన్ చేసి అమ్మకు సంబంధించిన బ్యాగులను దొరుకబట్టి దగ్గరలో ఉన్న అనంత సాగర్ స్వగృహానికి స్వంత డబ్బులు ఏర్పాటు చేసి అమ్మను ఆటోలో ఎక్కించారు. వారి సేవలను చూసిన వారు సానుభూతిని వ్యక్తం చేస్తూ పోలీసుల ఔన్నత్యాన్ని చాటారు.

# జనగామ వార్త

## హిమ్మత్‌నగర్‌లో చిరుత సంచారం

**జఫర్‌గడ్, నవంబరు11 ప్రభాతవార్త :**

జఫర్‌గడ్ మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ఒకరైతు తోట నుంచి



చిరుత వెళ్లడం జరిగిందని అటవీశాఖ అధికారులుతెలిపారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ డిప్యూటీరేంజ్ ఆఫీసర్ నరసింహ మాట్లాడుతూ గురువారం రాత్రి సూరారం గ్రామంలోరెండు గేదేలను చంపి హిమ్మత్‌నగర్ గ్రామం మీదుగా గుట్టమీద ప్రాంతంలోకి వెళ్లిపోవచ్చునని అన్నారు. రైతులు అందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి వేళల్లో బావులవద్ద పొలాలవద్ద ఉండవద్దని ఎక్కడైనా చిరుత కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. చిరుత వెళ్లిన ప్రదేశాన్ని అటవీశాఖ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ తాటికాయల అశోక్, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి రగ్బీక్రీడల్లో ఎంపికైన క్రీడాకారులు

**పాలకుర్తి, నవంబరు11 ప్రభాతవార్త :**

మండలంలోని చెన్నూరు గ్రామంలో శుక్రవారం మహర్షి విద్యామందిర్ పాఠశాలలో జనగామ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతమల్ల గణేష్ సెక్రటరీ రావుల కుమారస్వామి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అండర్



14బాలుర రగ్బీ క్రీడా ఎంపికలు నిర్వహించినట్లు కమిటీ అధ్యక్షుడు గణేష్ తెలిపారు. రగ్బీ క్రీడల్లో జి.రాహుల్, బి.తరుణ్, కె.వంశీ, జి.సందీప్, ఆర్.దుర్గాప్రసాద్, బి.యాకన్న, ఎ.భగవాన్‌నాయక్, గుగులోతు చరణ్, గుగులోతు యాకు, జి.విక్రాంత్, యు.చరణ్, ఎన్.దినేష్ ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 12,13వ తేదీలలో మెదక్ జిల్లాలోని చేగుంట గ్రామంలో మోడల్‌స్కూల్ మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి సెలక్షన్‌లో పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమంలో మహర్షి విద్యామందిర్ పాఠశాల బృందం వెంకటాచారి నరేందర్‌రెడినడ, భుజంగరావు, సంఘం నాయకులు నరేష్, బి.నరేష్, సంతోష్ పాల్గొన్నారు.

## ఆర్‌టీసీ ఆస్తులను కాపాడండి డిపో మేనేజర్ జ్యోత్స్న

**రఘునాథపల్లి నవంబరు11 ప్రభాతవార్త :**

ఆర్‌టీసీ బస్ అంటే ప్రజల ఆస్తి అని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదని జనగామ డిపోమేనేజర్ జ్యోత్స్న తగిన సూచనలు చేశారు. మండలకేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఆమె ప్రజలకు ఆర్‌టీసీ అందిస్తున్న సేవలపట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్‌టీసీ బస్ దూరాన్ని దగ్గర చేస్తూ ఎంతోమంది ప్రయాణీకులను వారి గమ్యస్థానాలకు చేరుస్తూ గత తొంబైసంవత్సరాలుగా సేవలందిస్తున్న ఏకైక సంస్థ ఆర్‌టీసీ అని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, టిబీఎస్.రెడ్డి, కుర్ర సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ పునఃప్రతిష్ట పనులనుపరిశీలించిన ఎమ్మెల్యే

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు11 ప్రభాతవార్త :**

డివిజన్ కేంద్రంలోని బస్టాండ్‌సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహ పునఃప్రతిష్ట నిర్మాణం పనులను ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, ఆర్‌టీసీ, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్‌శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహ పునః ప్రతిష్టకోసం చేస్తున్న పనుల విషయంలో ఆర్‌టీసీ డిపార్ట్‌మెంట్‌కు నిర్వాహకులకు మధ్య వచ్చిన అభ్యంతరాల విషయంలో సామరస్యంగా పరిష్కారం చేయడంకోసం ఎమ్మెల్యే రాజయ్య చొరవతీసుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులతో మాట్లాడి అన్నిశాఖలను సమన్వయం చేసి విగ్రహ పునః ప్రతిష్టకోసం పనులుచేసే ప్రదేశంలో దుర్గంధం రాకుండా చేసేందుకు కల్వర్టు వద్ద సైడ్‌డ్రైన్ నిర్మాణం అదేవిధంగా ఆ ప్రదేశంలో ఏర్పడిన గుంతను పూడ్చి విగ్రహ పరిసర ప్రాంతంలో బ్యూటిఫికేషన్ చేయడంకోసం ఎమ్మెల్యేతో హాజరైన అధికారులు ఒప్పుకుని నిర్ణయం తెలుపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏసీపీ రఘుచందర్, ఆర్‌టీసీ వరంగల్‌రీజియన్ డిప్యూటీ ఆర్ఎం కృపాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ తాకొండ సురేష్‌కుమార్, నియోజకవర్గ ఆఫీస్ ఇన్‌చార్జి ఆకుల కుమార్, వరంగల్ డీఎం సత్యనారాయణ, ఆర్‌టీసీ డిప్యూటీ ఇంజనీర్ భాస్కర్, సీఐ రాఘవేందర్, రెవిన్యూ అధికారుల తదితరులు పాల్గొన్నారు.



## పేదల మౌలికసమస్యలు తీర్చడంలో ప్రభుత్వాలు విఫలం

**జనగామ టౌన్, నవంబరు11 ప్రభాతవార్త :**

పేదప్రజల మౌలిక సమస్యలను పాలకవర్గాలు 75సంవత్సరాల కాలంలో పరిష్కరించకపోవడంతో వారు కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని రైతుసంఘం ఉమ్మడి జిల్లా మాజీ నాయకులు అక్కెనపల్లి వెంకటేశ్వర్లు విమర్శించారు. ఈనెల 28, 29తేదీలలోజరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా రెండవ మహాసభల కరపత్రాన్ని శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేదలకు వ్యవసాయ భూమి ఇస్తామని వాగ్దానం చేసి పాలకులు విఫలమయ్యారని, ప్రపంచ ఆకలి సూచీలో మనదేశం అట్టడుగున ఉండటానికి కారణం ఇదేనని అన్నారు. దీనిస్థానంలో అనేక సంక్షేమ పథకాలను పాలకవర్గాలు తీసుకొచ్చాయని, లక్షల కోట్లరూపాయలు ఈ పథకాలకు ఖర్చుచేస్తున్నప్పటీకి పేదరికం పోవడానికి కారణం వారికి తెలియక కాదన్నారు. వీరి కుటుంబాలకు సరైన విద్య, అందుబాటులో మంచి వైద్యం లేకపోవడం స్వతంత్ర భారతావనికి తలవంపులేనన్నారు. కార్పోరేట్లకు మేలుచేసే చట్టాలను ఇకనైనా మానేసి పేదలకు మేలుచేసే చర్యలను తీసుకోనట్లయితే ప్రజలు బుద్ధిచెప్పే రోజు ఎంతోదూరంలో ఉండబోదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం, కార్యదర్శులు సింగారపు రమేష్, పొతకనూరి ఉపేందర్, శేఖర్, రజకవృత్తిదారుల సంఘం మాజీ జిల్లా నాయకులు ఎదునూరి గట్టే, సంఘంసభ్యులు వెంకట్‌రెడినడ, సాంబరాజు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



## రైతు బాంధవ్యుడు ప్రధాని నరేంద్రమోడీ

### బీజేపీ రాష్ట్రనాయకులు మాదాసు వెంకటేశ్

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు11 ప్రభాతవార్త :**

మూతబడిన ఎరువుల ఫ్యాక్టరీని ప్రారంభించి జాతికి అంకితం చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ రైతుబాంధవ్యుడని బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్రపార్టీ పిలుపుతో రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ ఆదేశాల మేరకు శనివారం రామగుండంలో జరుగుతున్న మోడీ భారీ బహిరంగసభకు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. దేశంలో కనివిని ఎరుగని రీతిలో ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన అనేక ప్రజాసంక్షేమ పథకాలను ప్రపంచదేశాలు మెచ్చుకుంటున్నాయని తెలిపారు. మనదేశాన్ని అన్నిరంగాలలో ముందుకు తీసుకెళ్లుతున్న మోడీకి పాదాభివందనమన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పులపాలు చేశాడని విమర్శించారు. కేసీఆర్ ఆనాడు ప్రతీ రైతుకు ఉచితంగా ఇస్తానని ఎప్పి కనీసం రైతుపంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. కేసీఆర్ తన స్వలాబం కొరకురైతుబంధు ఇస్తున్నాడని ధరణి ద్వారా రైతులను ముంచాడని మండిపడ్డారు. మోడీ రైతులకోసం రామగుండంలో గతంలో మూతపడిన ఎరువుల కర్మాగారాన్ని రూ.6200కోట్లతో పునరుద్దరణచేసి శనివారం ప్రారంభించి జాతికి అంకితం చేస్తున్నాడని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా రూ.270లకే యూరియా బసానతను అందిస్తున్న ఘనత బీజేపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మోడీచేసే మంచి పనిచూసి ఓర్వలేక అల్లర్లు సృష్టించాలనే కుట్రతో సీఎం కేసీఆర్ మద్దతుతో గెల్లు శ్రీనివాస్ మోడీరాకను అడ్డుకుంటామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఈసభకు సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం ఉందని సీఎం తప్పకుండా హాజరు కావాలని మాదాసు కోరారు. మోడీసమావేశాన్ని డివిజన్‌కేంద్రంలోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో ఎల్ఈడీ ద్వారా రైతులకు చూపించడం జరుగుతుందని రైతులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు గట్టుకృష్ణ, గోనెల శ్రీనివాస్, శివకృష్ణ, తిరుపతిగౌడ్, కొలనుపాక శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు11 ప్రభాతవార్త :**

ధాన్యం కొనుగోలు కేంనరదాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ ఛైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని జిట్టెగూడెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఛైర్మన్ నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్యదళారులు, మిల్లర్లచేతులలో మోసపోవద్దనే సంకల్పంతో ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. క్వింటాకు ఏ1గ్రేడ్‌కు రూ.2060, కామన్ గ్రేడ్‌కు రూ.2040మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రం వద్దనే ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రంచేసుకుని కొనుగోలుకేంద్రాలకు తీసుకవచ్చి మద్దతుధర పొందాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాలోతు లలిత హన్మంతునాయక్, ఉపసర్పంచ్ రవీందర్, సీఈవో ముగ్దుం, వార్డుసభ్యులు స్వప్నరాజు, హుస్సేన్, గ్రామశాఖ అధ్యక్షుడు జేపాల్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు లునావత్ జేపాల్‌నాయక్, సిబ్బంది వినోద్, రాజు, సెంటర్ ఇన్‌చార్జి చిరంజీవి పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానమంత్రి

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*

తెలంగాణ రైతాంగంకు మేలు చేసే విధంగా రామగుండం ఎరువుల కర్మాగారంను పునరుద్దరణ చేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రధానమంత్రి మోడీ కృషి చేస్తున్నారని బీజేపీ వరంగల్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ చాడ రఘునాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ దాదాపు రెండు దశాబ్దాల నుంచి మూతపడిన రామగుండం ఎరువుల కర్మాగారంను రూ. 6210 కోట్లతో పునరుద్దరణ చేసిన ఘనత ప్రధానమంత్రికి దక్కుతుందని అన్నారు. ఈ ఎరువుల ప్యాక్టరీ పునరుద్దరణ



మూలంగా తెలంగాణ రాష్ట్రంలోని రైతులు క్యూలైన్లలో ఎరువుల కోసం నిలబడే పరిస్థితి లేదని అన్నారు. బ్లాక్ మార్కెట్ సమస్య ఉండదని, సబ్సిడీ ధరకే యూరియా లభిస్తుందని అన్నారు. ఏటా లక్షల కోట్ల రూపాయలను కేవలం ఎరువుల సబ్సిడీ కోసం కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. ఇవి కాకుండా రైతులకు విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో ఇస్తుందని, ప్రధాన్‌మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి నుండి ఏటా దేశంలోని రైతులకు రూ. 6 వేల చొప్పున జమ చేస్తుందని అన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*



భూపాలపల్లి మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల, పాఠశాలలో శుక్రవారం భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం అజాద్ 134 జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని కలాం చిత్రపటానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, భూపాలపల్లి తహసీల్దార్ ఎండి ఇక్బాల్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఆకుతోట శ్రీమతి, కో ఆప ్షన్ మెంబర్ ఎండి ఇర్ఫాన్, టిఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు ఎండి ఖరీం, నాయకులు హబీబ్, కేవి అశోక్, సాబీర్‌ఖాన్, షరీఫ్‌పాష, కుతుబుద్దిన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వరంగ సంస్థలను ప్రవేట్ పరం చేయరాదు

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*



దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ప్రవేట్ పరం చేయరాదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ వ్యవస్థాపక అద్యక్షుడు చల్లూరి మధు డిమాండ్ చేశారు. పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల క్రితం మంజూరు అయిన పెద్దపల్లి–మణుగూరు రైల్వే పనులను చేపట్టాలని, సింగరేణి, ఎల్ఐసి, ఇండియా భారత్ పెట్రోలియం కార్పోరేషన్ వంటి కంపనీలను ప్రవేట్ పరం చేసే ఆలోచనలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, ప్రభుత్వ ఆస్తులను అమ్మే ఆలోచనను విరమించుకోవాలని, ప్రధానమంత్రి రామగుండం ఎరువుల కర్మాగారం ప్రారంభోత ్సవం సందర్భంగా ప్రకటన చేయాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ నాయకులు వలబోజు శ్రీనివాసాచారి, రవీందర్, రమేష్, సుధారాణి, ప్రశాంత్, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

**-జిల్లా ఉధ్యానశాఖ అధికారి రమేష్**

**-పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన**

*మల్హర్‌రావు, నవంబర్ 11, ప్రభాతవార్త*

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు గడించవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో తాడిచెర్ల మరియు పెద్దతుండ్ల క్లస్టర్ పరిధిలోని రైతులకు ఆయిల్‌పామ్ సాగు యాజమన్య పద్దతుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పంట వేయాడానికి అనువైన పరిస్థితులు మరియు నెలలు నీటి వసతి అన్ని కూడా అనువైనవిగా గుర్తించడం వలన ఈ పంటను మన మండలంలోని సాగు చేయడానికి అన్ని రకాల అనుమతులు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది అని చెప్పి రైతులకు వివరించారు. అలాగే ఈ పంట ద్వారా రైతులకు విరవించారు. అలాగే ఈ పంట ద్వారా రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందడానికి వీలుంటుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్, ఏఈఓ దుర్గ ప్రసాద్, శిరీష, సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధి రాందాస్, ఎంపిపి మలహార్‌రావు, సహకార సంఘం చైర్మన్ సూర్య ప్రకాష్, సర్పంచులు రాజు నాయక్, విజయ నాగేశ్వర్ రావు రైతులు పాల్గొన్నారు.

## మందలించారని పురుగుల మందు తాగి ఆత్మహత్య

*మహముత్తారం, నవంబర్ 11, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని దొబ్బలపాడు గ్రామంలో గల మోడల్ పాఠశాలలో వంట మనిషిగా పని చేస్తున్న జర్పుల రాజు నాయక్(50) అనే వ్యక్తి పురుగుల మందు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కొందరు కాటారంలోని ఓప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించగా అక్కడకూడా విషమించడంతో వరంగల్ ఎంజిఎంలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దొబ్బలపాడ్ మోడల్ పాఠశాలలోని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మందలించారనే కారణంతోనే పురుగుల మందు తీసుకొని మృతి చెందినట్లు మృతుని భార్య జరుపుల క్రాంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జే.రమేష్ తెలిపారు. ఇట్టి విషయంలో ఇట్టి విషయంలో కులం పేరుతో దూషించడంతో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేస్తూ కారకులైనటువంటి సంబంధిత పాఠశాల సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని భార్య ఫిర్యాదులో పేర్కొంది. మృతునికి భార్య క్రాంతిలో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు.

## నిరుపేద విద్యార్థికి చల్ల ఆర్థిక చేయూత

*కాటారం, నవంబర్ 11, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పాగే వెంకటేష్ ఉస్మానియా యూనివర్సిటీలో సీట్ పొందిన సందర్భంగా వెంకటేష్‌కి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సింగిల్ విండో చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబానికి, గ్రామానికి ఉన్నతమైన పేరు తీసుకురావాలని అకాంక్షించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న కానీ అధైర్యపడకుండా నేను ఉన్నా అనే హామీని మరువకుండా చదువుల నిమిత్తం ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దోలి అర్జయ్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోర్లగూడెంలో పశువులకు వ్యాక్సినేషన్

*మహముత్తారం, నవంబర్ 11, ప్రభాతవార్త*



మహాము త్తారం మండలంలోని బోరల్లగూడెం గ్రామంలో ముద్ద చర్మ వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ శుక్రవారం వేసినట్లు పశు వైద్యాధికారి డా.వెంకటేష్ తెలిపారు. బోర్లగూడెం గ్రామంలోని 286పశువులకు ముద్ద చర్మ వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ వేసినట్లు వారు తెలిపారు. వారి వెంట శ్రీనివాస్, రమేష్, సారయ్య, పోచయ్య తదితరులు ఉన్నట్లు తెలిపారు.




## కాటారం ఐటిఐలో 14న అప్రెంటీస్ మేళా

*కాటారం, నవంబర్ 11, ప్రభాతవార్త*

కాటారం ప్రభుత్వ ఐటిఐలో ఈనెల 14న అప్రెంటీస్ మెళాను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బిక్షపతి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రధాన్‌మంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నందున ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, వెల్డర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్‌కు సంబందించిన ట్రేడ్‌లలో ఉత్తీర్ణత సాధించిన వారు హాజరుకావాలని కోరారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు బయోడాట, అప్రెంటీస్ రిజిస్ట్రేషన్ కాపీ, ఎస్ఎస్‌సీ మోమొ, కుల దృవీకరణ పత్రం, రెండు ఫోటోలతో హాజరుకావాలన్నారు.

## ఆర్టీసీ డీఎంగా ప్రతిమరెడ్డి

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*



భూపాలపల్లి నూతన ఆర్టీసి డిపో మేనేజర్‌గా ప్రతిమరెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. భూపాలపల్లి పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో పదవీ స్వీకారం చేశారు. కాగా గతంలో ఇక్కడ పనిచేసిన డిఎన్ రాజన్ హైదరాబాద్ కార్గో లాజిస్టిక్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో ప్రతిమరెడ్డిని నియమించారు.

## కళాశాలలో గ్రంధాలయం ప్రారంభం

*మహాదేవ్‌పూర్, నవంబర్ 11, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో శుక్రవారం లైబ్రరీ రూంను ఎంపిపి రాణిబాయిరామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కళాశాలకు బాలబాలికల హాస్టల్ వసతి,కళాశాల కాంపౌండ్ వాల్ మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు గ్రంధాలయంను సద్వినియోగం చేసుకోవాలని, మహనీయుడైన అబ్దుల్ కలాం జన్మదినంను పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అరుణ శ్రీనివాస్, సర్పంచ్ శ్రీపతి బాపు, ప్రిన్సిపాల్ రహమత్ ఖతుం, విజయ్‌కుమార్, మున్నయ్య, డాక్టర్ శ్రీనివాస్, పరుశురాములు, రజిత, రమేష్, రాజేందర్, పాల్గొన్నారు.

## డీపీఓను కలసిన గ్రంధాలయ చైర్మన్

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతి అధికారి ఆశాలతను శుక్రవారం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మర్యాద పూర్వకంగా కలిసారు. భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు డీపీఓను కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం బుర్ర రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతి పరిధిలోని పంచాయతీలలో వసూలు చేసిన ఇంటిపన్ను నుండి గ్రంధాలయ సెసు ్సను విడుదల చేయాలని కోరారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# స్కౌట్ పతాకావిష్కరణ చేసిన ఎస్‌ఓటుజిఎం

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*

భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8 ఇంక్లయిన్ కాలనీ కమ్యూనిటి హాల్‌లో కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ శిక్షణ కోర్సులు జరుగుతుండగా రెండవ రోజు శుక్రవారం ఎస్‌ఓటుజిఎం విజయప్రసాద్ పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గోలేటి, మందమర్రి, భూపాలపల్లి, మందమర్రి, కొత్తగూడెంకు చెందిన స్కౌట్ అండ్ గైడ్స్ హాజరు కాగా జీఎం పతాకావిష్కరణ చేసిన అనంతరం స్కౌట్ జండావందనం గావించి సర్వమత ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఓటుజిఎం విజయప్రసాద్ మాట్లాడుతూ మన దేశంలో కేవలం భారత్ స్కౌట్ అండ్ గైడ్స్‌కు మాత్రమే రాష్ట్రపతి అవార్డు తీసుకునే అవకాశం లభించటం




మనందరికి గర్వకారణమన్నారు. ఇలాంటి గొప్ప అవకాశం ఎంతో కష్టపడితే కాని వస్తుందని, ప్రతి ఒక్కరు నిజాయితితో క్రమశిక్షణతో మంచి అలవాట్లు, విద్యబుద్దులను కలిగి ఉండి చెడు వ్యసనాలు దూరంగా ఉంటే పట్టుదలతో శ్రమిస్తే విజయం సాధిస్తామని అన్నారు. భూపాలపల్లి సింగరేణి పాఠశాలతో పాటు ఇతర పాఠశాలలకు చెందిన విద్యార్థులు స్కౌట్స్‌లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్, ట్రైనర్ డి సంజీవరావు, ఆనంద్, శక్తిపవార్ పోద్దార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*



భారత్ కి ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మొదటి ప్రధానమంత్రి నెహ్రూ గారి పాత్ర-కొత్త భారతదేశం నిర్మించడంలో అనే అంశంపై సింగరేణి పాఠశాల ఆవరణలో పరీక్ష జరిగింది. పోటీలలో గెలుపొందిన వారికి జీఎం శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులను అందజేయటం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## పోడు భూముల సర్వే పరిశీలించిన ఎంఎల్ఏ

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలంలోని కమలాపురం గ్రామంలో జరుగుతున్న పోడు భూముల సర్వే పనులను ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అడిషినల్ కలెక్టర్ టిఎస్ దివాకరతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రైతులతో మాట్లాడుతూ పోడు భూముల సర్వే ప్రక్రియ కొనసాగుతున్న నేపద్యంలో రైతులందరు అధికారులకు సహకరించాలని, ఏ విధమైన ఇబ్బందులు లేకుండా విడతల వారిగా ప్రక్రియను పూర్తి చేస్తారని అన్నారు.



## గోవులను రక్షించుదాం అంటూ ప్రచారం

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గో రక్షిత దళ్ వ్యవస్థాపకులు శేఖర్ స్వామి గోవులను రక్షించుదామని కోరుతూ మోకాళ్లపై పట్టణంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన ప్రచారంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్, నాయకులు బట్టు రవి తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, తుమ్మేటిరాంరెడ్డి, అటుకుల రాజిరెడ్డి, జంజర్ల సురేష్, నరేష్, రవి, శ్రీను పాల్గొన్నారు.



## అజ్ఞాతం వీడి జనజీవనంలోకి రావాలి

**-భూపాలపల్లి డీఎస్పీ రాములు**

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*



కాలం చెల్లించిన సిద్దాంతాలతో మావోయిస్టులు సాధించేది ఏమి లేదని జనజీవన స్రవంతిలో కలవాలని భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు అన్నారు. శుక్రవారం మండలంలోని పంబాపూర్‌లో అజ్ఞాత మావోయిస్టు మచ్చ సోమయ్య కుటుంబ సభ్యులను డీఎస్పీ పరామర్శించి వారి ఆరోగ్య, కుటుంబ పరిస్థితిని తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నక్సలైట్లు వారి సిద్దాంతాల ద్వారా హింసతో సాధించేది ఏమి లేదని అడవిని వదలి జనజీవనంలో కలవాలని, అన్ని రకాల సహాయం అందిస్తామని అనారోగ్య సమస్యల పడిన మావోయిస్టులు అడవి నుండి జనంలోకి రావాలని కోరారు. గత 20 ఏళ్లుగా దళంలో ఉన్న మచ్చ సోమయ్య సాధించింది ఏది లేదని ఆయుధం వీడి జనంలోకి రావాలని సూచించారు. ప్రజల కోసం ప్రభుత్వం, పోలీసులు ఉన్నారని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ స్వప్నకుమారి, ఎంపిటిసి ప్రశాంత పాల్గొన్నారు.

## సానిటరి సామాగ్రి పంపిణీ

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 11 కస్తూర్బిగాంధీ బాలిక విద్యాలయాల్లో, గర్ల్స్ హాస్టల్స్ నిర్వహిస్తున్న ఐదు ఆదర్శ పాఠశాలలు, ఐదు ఆశ్రమ పాఠశాలలో 43 లక్షల విలువ చేసే సానిటరి నాప్కిన్ డిస్పెనింగ్ మిషన్, ఇన్సిన్రేటర్స్‌ను అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర పంపిణీ చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివాకర మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల వరకు 4 వేల మంది విద్యార్థులకు అవసరమైన సానిటరీ పరికరాలను అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, సీఎంవోఏ కిషన్‌రావు పాల్గొన్నారు.



## మత్స్య రంగానికి ఊపిరి పోసిన ఘనత సీఎం కేసిఆర్‌దే

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో మత్స్య రంగానికి ఊపిరి పోసిన ఘనత సీఎం కేసిఆర్‌కు దక్కుతుందని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి మండలంలోని పంబాపూర్ గ్రామంలోని భీంఘనపురం చెరువులో చేప, రొయ్య పిల్లలను అడిషినల్ కలెక్టర్ టిఎస్ దివాకరతో కలసి శుక్రవారం విడుదల చేశారు. అనంతరం ఎంఎల్ఏ గండ్ర మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్స్య కార్మికుల కోసం 100 శాతం రాయితితో చేప, రొయ్య పిల్లలను ఇవ్వటం జరుగుతుందని, ఇందులో భాగంగా 11 లక్షల చేప, 340000 రొయ్య పిల్లలను చెరువులో విడుదల చేయటం జరిగిందని అన్నారు. గుక్కెడు నీళ్ల కోసం గోస పడ్డ ప్రాంతం సీఎం కేసిఆర్ చొరవతో పచ్చని పంట పొలాలతో కళకళలాడుతున్నాయని అన్నారు. తెలంగాణ దేశానికి అన్నపూర్ణగా, ధాన్యపు బండాగారంగా భాసిల్లుతుందని, ఎక్కడు చూసినా సిరులు, మత్స్య సంపదతో మత్స్యకారులకు సిరులు పండిస్తుందని అన్నారు. సీఎం ప్రత్యేక చొరవతో ఏడు సంవత్సరాలుగా చేపలను ఉత్తర భారతదేశంతో పాటు విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుందని అన్నారు. ఈ అవకాశంను మత్స్యకారులు సది్వనియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రవేటీకరణ విధానంను విరమించుకోవాలి

*భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*




ప్రభుత్వరంగ సంస్థలను ప్రవేటీకరణ చేసే విధానంను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రేస్ పార్టీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారంను జాతికి అంకితం చేసేందుకు ప్రధానమంత్రి వస్తున్న క్రమంలో తెలంగాణ జాతికి, దేశ ప్రజలకు ప్రవేటీకరణ విషయంలో సమాదానం చెప్పాలని కోరారు. దేశంలో లాభాలతో నడుస్తున్న పలు ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా అమ్మటం కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, అట్టి విధానంను విరమించుకోవలని కోరారు. రాష్ట్రంలో అనేక పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో ప్రధానమంత్రి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ మెంబర్ చల్లూరి మధు, పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, నాయకులు అజ్మీర జంపయ్య, గద్దె సమ్మిరెడ్డి, మహేష్‌రెడ్డి, భువనసుందర్, బట్టు కర్ణాకర్, బాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, రమణాచారి, మహేష్ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేయకుండా ప్రధాని తెలంగాణలో అడుగు పెట్టవద్దు

### - టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొండ్ర ఎల్లయ్య

మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 11, ప్రభాతవార్త:

గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రనభుత్వం పార్లమెంటులో బిల్లు పెట్టకుండా నిర్లక్ష్యం చూపుతూ ఇప్పుడు తెలంగాణ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోడీ అడుగు పెట్టడం అడు కుంటామని టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొండ్ర ఎల్లయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వ ఎస్సీల న్యాయపరమైన చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ నెరవేర్చకుండా రాష్ట్రంలో ప్రధాన మంత్రి పర్యటించే హక్కు లేదన్నారు. కేంద్రంలోనే రెండు ధఫాలుగా అధికారంలోకి వచ్చి 100 రోజులలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ఇప్పుడు దళిత జాతిని మోసం చేశాం ˊన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారపు యేలేందర్, నాయకపోడు సేవాసం ఘం జిల్లా అధ్యక్షులు పులి శ్రీనివాస్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ రాధ, కుక్కల సుధారాణి, సందీప్, సాంబయ్య, వీరభద్రం, భాస్కర్, వెంకన్న, సుగుణ, సమ్మక్క, సరస్వతి, క్రాంతి, పాల్గొన్నారు.




# విద్యార్ధుల భవిష్యత్తుపై దృష్టి సారించాలి

### - ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 11, ప్రభాతవార్త:

సమాజంలో పాఠశాలలు, కళాశాలలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్ధుల భవిష్యత్తుపై దృష్టి సారించి సన్మార్గంలో నడిచే విధంగా తీర్చి దిద్దాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనార్టీ విద్యార్ధుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కొనియాడారు. విద్యార్ధులు క్రమశిక్షణతో మంచి నడవడికను అలవర్చుకొని కష్టపడి చదివితే ఆశించిన గమ్యానికి చేరగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి. శ్రీనివాసరావు, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి బి. శ్రీనివాసరావు, జిల్లా ప్రజాపరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ పాషా, వార్డు సభ్యులు ఎడ్ల వేణుమాధవ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో యువత భాగస్వాములు కావాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ అభినవ్ అభిలాష

### -వెలకట్టలేని అన్నం శ్రీనివాసరావు నిర్విరామ సేవలు

### -గజమాలలతో ఘనంగా సత్కరించి మొమెంటో అందించి అదనపు జిల్లాకలెక్టర్

గార్ల, నవంబర్11 ప్రభాతవార్త:

అన్నంఫౌండేషన్ స్థాపించి ఎందరో అనాధలను, అబాగ్యులను, మానసికరోగులను చేరదీసి అక్కున చేర్చుకొని వెలకట్టలేని సేవలందిస్తున్న సమాజం గర్వించదగ్గ అన్నం శ్రీనివాసరావును ఆదర్శంగా తీసుకోవాలని, యువత సమాజ సేవలో భాగస్వాములు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. మండల అఖిలపక్షం కమిటి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అద్యాపక బృందం ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో భారిసంఖ్యలో ప్రజలు, ప్రముఖులు, విద్యావేత్తలు, శ్రేయోభాలాషులు, పాఠశాలల, కళాశాలల విద్యార్ధుల నడుమ ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు అద్యక్షతన ఆత్మీన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా ఆమే ముఖ్య అతిధిగా పాల్గొని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాణోత్ హరిసింగ్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, జిల్లాఇంటర్ విద్యాశాఖాధికారి సమ్మేట సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, అద్యాపకులతో కలిసి కరోనా వారియర్, అనాధల పాలిట దైవమైన డాక్టర్ అన్నం శ్రీనివాసరావు దంపతులను గజమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటో అందించి అభినందించారు. తొలుత గ్రామశివారు నుండి మేళతాళాలు, డిజేపాటలు, కోలాటాలతో పూలజల్లులు కురిపిస్తు గ్రామప్రజలు, అఖిలపక్షం నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు, యువత, వివిధ పాఠశాలల విద్యార్ధులు ఆహ్వానం పలికారు. ప్రధాన పురవీధుల గుండా భుజస్కందాలపై మోస్తు కళాశాల వరకు ప్రదర్శనగా అభినందన నినాదాలు చేస్తు తీసుకవచ్చారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు మానవసేవయే మాధవసేవగా నమ్మి సమాజ సేవచేయాలనే లక్ష్యంగా సంస్థను స్థాపించి సేవలేందించడమే కాక ప్రపంచాన్ని గడగడలాడించి ఎందరో ప్రాణాలను తీసిన కరోనా మహమ్మారిని సైతం లెక్కచేయక కుటుంబసభ్యులు సైతం భయంతో ముందుకు రాని తరుణంలో మేము సైతం అంటు కరోనాతో మరణించిన ఎందరికో అంతిమసంస్కారాలు నిర్వహించి వారిఆత్మకు శాంతిచేకూర్చిన గొప్ప సంఘసేవకుడు అన్నం అన్నారు. రైలు ప్రమాదంలో ముక్కలుగా పడిన అవయవాలే కాక కుళ్ళిన శవాలను ఒక్కఫోన్ కాల్ చేస్తే సంఘటన స్థలానికి వాలిపోయి జంకు, చిరాకుపడక సంతోషంగా దహనసంస్కారాలు నిర్వహించి అనాధలకు ఆత్మబంధువైనారన్నారు. భారిసంఖ్యలో పాల్గొని అత్యుత్సాహంగా, ఆత్మీయంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం ఒక పండుగ వాతావరణాన్ని సంతరించుకుందని అభివర్ణించారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుకు రావాలని ఆమే సూచించారు. ప్రజాహితమే పరమార్ధంగా సేవలందిస్తున్న అన్నం సేవలకు వెలకట్టలేమని, ఇక్కడే పుట్టి స్వంత గడ్డపై కుటుంబం లాంటి మండల ప్రజలతో ఆత్మీయంగా సన్మానం చేయడం మాకు గర్వంగా ఉందని పలువురు ప్రముఖులు అన్నారు. ఈకార్యక్రమంలో సన్మాన సన్నాహక కన్వీర్ బూడిద అరుణ్‌గౌడ్, ఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్, పసుపులేటి సుజాత, కళాశాల అద్యాపకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టిల నాయకులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పానుగంటి రాధాకృష్ణ, కందునూరి శ్రీనివాస్, కట్టెబోయిన శ్రీనివాస్, ధనియాకుల రామారావు, సక్రు, సత్యనారాయణ, విమల్‌కుమార్, లయన్స్ క్లబ్ మండల అద్యక్షులు, సంఘసేవకులు తునిగర్ విజయ్, ప్రముఖులు, తహశీల్దార్ రాము, ఎంపిడిఓ రవీందర్, ఉపాద్యాయసంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు, విద్యార్ధులు, గ్రామస్తులు, తదితరులున్నారు.





## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# ప్రజా సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందాం

### - ఎన్డీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త:

ప్రజా సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్య క్షులుగా కుక్కముడి యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా చిట్టిమల్ల అశోక్‌లతో పాటు సభ్యులుగా నరాల ఐలయ్య, మంద పద్మ, తెల్లబోయిన కృష్ణ, మల్లబోయిన మల్లయ్య, సహదేవ్, సుధాకర్, భూక్యా పద్మ, పాల్గొన్నారు.



# సంక్షేమ హాస్టల్‌లో దుప్పట్లు పంపిణీ చేయాలి

మహబూబాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త:

చలికాలం సమయంలో చలితీవ్రత పెరిగిపోతుండడంతో జిల్లాలోని



సంక్షేమ హాస్టల్‌లో విద్యార్ధులకు దుప్పట్ల పంపిణీ చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎర్రయ్యకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింహాద్రి, రాజేష్, ఉపేందర్, వినోద్, జశ్వంత్, చంటి, నితిన్, సందీప్, దీక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీ చైర్‌పర్సన్

బయ్యారం, నవంబర్ 11, ప్రభాతవార్త:

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మండలంలోని సంతూలాల్‌పోడు తండాకు చెందిన జర్పుల బన్సియా శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు మృతుని నివాసానికి వెళ్లి మృతదేహంపై నివాలళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట భూక్యా ప్రవీణ్ నాయక్, సురేష్, వీరభద్రం, బానోత్ మంత్రియ, తదితరులు పాల్గొన్నారు.

## కమలంతోనే రైతు వికాసం

**తొర్రూరు, నవంబర్ 11, ప్రభాతవార్త**

కమలంతోనే రైతు వికాసమని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పట్టణాధ్యక్షులు పల్లె కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశప్రధాని నరేంద్ర మోడీ రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ నేడు ఎరువుల కర్మాగారం రూ.6120 కోట్ల నిధులతో పునరుద్ధరించబడిన దానిని జాతికి అంకితం చేయడం ప్రజలు హర్షించాలన్నారు. ఎరువుల కోసం రైతులు రోజుల తరబడి క్యూ లైన్లో ఎండననక, వాననక నిలబడి ఇబ్బందులు పడుతున్న తీరును దృష్టిలో ఉంచుకొని బ్లాక్ మార్కెట్ దందాలపై ఉక్కు పాదం మోపి సకాలంలో రైతులకు అందేలా చూసే విధంగా, సబ్సిడీపై ఎరువులను అందించిన ఘనత బిజెపి పార్టీకి దక్కిందన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు సకాలంలో ఎరువులను అందించేందుకు కేంద్రం కృషి చేసిందన్నారు. అంతేకాకుండా నిరుద్యోగులకు వేలాది ఉపాధి అవకాశాలను ఇస్తున్న ఘనత మోడీకి దక్కిందన్నారు. అభివృద్ధి నిరోధకులుగా కమ్యూనిస్టులు అవాకులు, చెవాకులు పేల్చడం సిగ్గు చేటన్నారు. 2014లో మోడీ ఫోటోతో గెలిచిన దయాకర్ రావు నేడు ఆయనను విమర్శించే స్థాయికి ఎదిగాడా అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాంమోహన్ రెడ్డి, కోటేశ్వర్, పూసల శ్రీమాన్, జలగం వెంకన్న, కస్తూరి పూలేందర్, వడ్లకొండ రవి, మంగళంపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, నూనె అనిల్, మధుసూదన్ రెడ్డి, రవి, శ్రావణ్, నవీన్, భూక్యా భిక్షం నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టిక ఆహారంపై అవగాహణ ఉండాలి : జడ్పిటీసి సంగీత

**నర్సింహులపేట,నవంబర్ 11,ప్రభాతవార్త**

ప్రజల్లో పౌష్టిక ఆహారంపై అవగాహణ కలిగి ఉన్నప్పుడే అరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని స్థానిక జడ్పిటీసి సంగీత అన్నారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో పోషకఆహార లోపంపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ. ..అంగన్‌వాడీల ద్వార 0-5సంవత్సరాల వయస్సు కలిగిన కిషోర బాలికల్లో పౌష్టిక ఆహారం లోపం నివారించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మెరుగు శంకర్‌గౌడ్, ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష, ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి, ఎంఈఓ రాములు, అర్‌బిఎస్‌కె డాక్టర్ సౌజన్య, ఎంపిఓ సోంమ్లాల్, అంగన్‌వాడీ సూఫర్‌వైజర్లు విజయ వివిద గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, అశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## కల్లుగీత వృత్తిని పరిశ్రమగా అభివృద్ధి చేయాలి

**నెల్లికుదురు,నవంబర్ 11,ప్రభాతవార్త**

కల్లుగీత వృత్తిని ప్రభుత్వం పరిశ్రమగా గుర్తించి, అభివృద్ధి చేయాలని గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర వెంకటేశ్వర్లుగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని నైనాల గ్రామంలో సంఘం 2వ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గీత వృత్తి పరిరక్షణ, హాకు ౖల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర తమ సంఘానికి ఉందనా ం నరు. కల్లుగీత వృత్తిని నమ్ముకుని నేటికి అనేక కుటుంబాలు జీవనం సాగిస్తు, ఆర్థిక సంక్షభంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రభుత్వం గీతవృత్తిని బతికించాలంటే గీత పరిశ్రమను అభివృద్ధి చేయాలన్నారు. డిసెంబర్ 9,10తేదిల్లో హైద్రాబాద్ మేడ్చల్ జిల్లాలో జరిగే 2వ మహాసభలను జయప్రధం చేయాలని గౌడులకు పిలుపునిచ్చారు. అయా గ్రామాల్లో నిర్వహించిన కరపత్ర ఆవిష్కరణలో సంఘం జిల్లా, మండల, గ్రామ నాయకులు చీకటి సోమయ్య, బత్తిని నవీన్, కోరుకొప్పుల రామాంజం, గుండ్లపెల్లి రాములు, నలమాస సమ్మయ్య, మహేష్, పెరుమాండ్ల వీర భద్రయ య్య, లింగయ్య, వెంకన్న, చిన్న మల్లయ్య, బండారి యాదగిరి, సూధగాని రాకేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



## పాఠశాలకు సౌండ్ సిస్టమ్ బహుకరణ

**తొర్రూరు, నవంబర్ 11, ప్రభాతవార్త**

జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ కేంద్రంలో ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం మైత్రి అసోసియేషన్ ఆద్వర్యంలో సౌండ్ సిస్టమ్‌ను అందచేశారు. ఈ సందర్భంగా మైత్రి అసోసియేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జీనుగా విప్లవ్ రెడ్డి, గడల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఓమా సునీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య, ఉపాధ్యాయులు హైమావతి, సోమేశ్వర్, రోజారాణి, స్వరూప, కల్పన తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా యూనియన్‌బ్యాంక్ 104వ స్థాపనదినోత్సవ వేడుకలు

**జనగామ టౌన్, నవంబరు11 ప్రభాతవార్త :**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 104వ స్థాపన దినోత్సవ వేడుకలు జనగామ పట్టణంలోని నెహ్రూపార్కులోని శాఖాలో శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా బ్యాంక్ పాత ఖాతాదారుడు బూరెల్ల సత్యనారాయణ చే కేక్ కట్‌చేయించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ యూనియన్ బానయంక్ తన జీవిత అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందచేసిందని ఆయన తెలిపారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఖాతాదారులు తమను ఆదరించడం వల్లే బ్యాంక్ ఈస్థాయికి ఎదిగిందని, భవిష్యత్‌లో అనేక సేవలను విస్తృతపరిచి ఖాతాదారులకు మరిన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఆయన తెలిపారు. బ్యాంక్ స్థాపన దినోత్సవం సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రజలు బ్యాంక్‌సిబ్బందికి అభినందలు తెలియచేశారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.






## జెఎంఎం మండల అధికార ప్రతినిధిగా మురళి

**నెల్లికుదురు,నవంబర్ 11,ప్రభాతవార్త**



జాతీయ మాలమ హనాడు (జెఎంఎం) మండల అధికార ప్రతినిధిగా మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన పెరుమాండ్ల మురళిని నియమించినట్లు జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్ తెలిపారు. శుక్రవారం నియామక పత్రాన్ని మండల కేంద్రంలో మాలమ హానాడు రాష్ట్ర పోలీట్‌భ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్ సమక్షంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య, ప్రచార కార్యదర్శి చదల యాకాంతం, నాయకులు మద్దెల రమేష్, ఆరే ఐలయ్య, గాజుల ఉప్పలయ్య, మయ్య రాంబాబుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలకు పుస్తకాలు అందించిన ఏకం ఫౌండేషన్ యుఎస్‌ఏ

**జనగామ రూరల్, నవంబరు11 ప్రభాతవార్త :**

పుస్తకాలు మంచి నేస్తాలని, పుస్తకపఠనం ద్వారా అపారజ్ఞానం సంపాదించవచ్చునని డీఈవో కె.రాము అన్నారు. జనగామ కేజీబీవీలో ఏకం




ఫౌండేషన్ యుఎస్‌ఏ వారు శుక్రవారం సహజ ఫౌండేషన్ ఫౌండర్ శైలజ 300పుస్తకాలను అందచేశారని కేజీబీవీ పాఠశాల ప్రత్యేకాధికారి డి.రాణి తెలిపారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో కె.రాము హాజరై మాట్లాడుతూ పుస్తకాలు మంచి నేస్తాలని, పుస్తకపఠనం ద్వారా అపారజ్ఞానంను సంపాదించవచ్చునని, ఈ జ్ఞానం మనకు జీవితంలో మనం ఉన్నతస్థాయికి చేరేందుకు ఎంతో ఉపయోగపడుతుందని, పిల్లలందరు కూడా పుస్తకపఠనం చేసే అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం పుస్తకాలను అందచేసిన ఏకం ఫౌండేషన్ యుఎస ఏ వారికి పాఠశాల ప్రత్యేకాధికారి డి.రాణి, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో హిమబిందు, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం మిగులుభూములు పంచాలి

**పాలకుర్తి, నవంబరు11 ప్రభాతవార్త :**

భూమిలేని నిరుపేదలందరికి ప్రభుత్వ మిగులు భూములు పంచాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమసత్యం అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఈనెల 15న రవీంద్రభారతిలో జరిగే సెమినార్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీల కనీస వేతనాలు పెంచాలన్నారు. అంటరానితనం కులవివక్ష శ్రమదోపిడీని నిర్మూలించాలని పేదలకు ఉచిత విద్య వైద్యం అందించాలని డిమాండ్‌చేశారు. వ్యవసాయ కార్మికసంఘం దేశవ్యాప్తంగా విసనతరించి పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాబు, పద్మ, కొమురయ్య, లక్ష్మణ్, సోమనర్సయ్య, రాజేష్, ఎండి.నాభి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగానే ఏజెన్సీ సర్టిఫికెట్ల జారీ

## తహసిల్దార్ అశోక్‌కుమార్

*గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త*

ఉద్యోగ అవసరాల నిమిత్తం మండలంలోని గిరిజన అభ్యర్థులకు సక్రమ రీతిలోనే ఏజెన్సీ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. ఎలాంటి విచారణ లేకుండా డబ్బులు తీసుకొని సర్టిఫికెట్లు జారీ చేస్తున్నట్లు తనపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఆయన ఖండించారు. తహసిల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో శుక్రవారం ఆయన విలేకరులకు వివరణ ఇచ్చారు. ఏజెన్సీ సర్టిఫికెట్ల జారీ విషయంలో ఉన్నతాధికారుల నుండి తనకు ఆదేశాలున్నాయని, నిబంధనల ప్రకారమే ధరఖాస్తు చేసుకున్న వారికి ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సర్టిఫికెట్లు జారీ చేసామని తెలిపారు. గడచిన నాలుగు రోజుల్లో మండలంలో మొత్తం 156 మందికి ఏజెన్సీ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తహసిల్దార్ వెల్లడించారు. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు గురువారం రాత్రి 10 గంటల వరకు కూడా తాము కార్యాలయంలో ఉండి సర్టిఫికెట్లు జారీ చేసామన్నారు. అయితే కొంతమంది కావాలని తనపై ఉన్నతాధికారులకు తప్పుడు ఫిర్యాదుల చేసారన్నారు. పోలీసు ఉద్యోగాల విషయంలో తమకు ఏజెన్సీ సర్టిఫికెట్లు అవసరమున్నట్లు మండలంలోని వివిధ ఏజెన్సీ గ్రామాల నుండి అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకున్న మేరకు ఆధారాలన్నింటిని పరిశీలించి విచారణ జరిపిన తర్వాతనే సర్టిఫికెట్లు జారీ చేయడం జరిగిందన్నారు. ఇదే కాకుండా ఇంకా కొన్ని ఆరోపణలు కూడా తనపై చేసారని అవి ఏవీ కూడా వాస్తవం కాదన్నారు.

**సర్టిఫికెట్ల కొరకు డబ్బులు ఇవ్వలేదు....**

తాము ఏజెన్సీ సర్టిఫికెట్ల కొరకు ఎవరికి డబ్బులు ఇవ్వలేదని పలువురు గిరిజన అభ్యర్థులు తెలిపారు. గూడూరు తహసిల్ కార్యాలయం నుండి ఏజెన్సీ సర్టిఫికెట్ల జారీ వ్యవహారం వివాదాస్పదమైన నేపథ్యంలో ఏజెన్సీ సర్టిఫికెట్లు పొందిన వారిలో పలువురు గిరిజన యువకులు శనివారం తహసిల్ కార్యాలయానికి చేరుకొని తహసిల్దార్‌ను కలిసారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అధికారులు డబ్బులు తీసుకొని సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం నిజం కాదన్నారు. ఈ మేరకు 28 మంది అభ్యర్థులు ఓ ప్రకటన విడుదల చేసారు. పారదర్శకంగా విచారణ జరిపిన తర్వాతనే తమకు సర్టిఫికెట్లు జారీ చేసారని వారు స్పష్టం చేసారు.



# గూడూరులో విద్యార్థి సంఘాల ఆందోళన

*గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త*

గూడూరు తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎన్టీవిఎస్, టిఎస్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో ఆందోళన చేపట్టారు. ఈమేరకు గిరిజన విద్యార్థులతో కలిసి బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ మాట్లాడుతూ ఉద్యోగ నియామకాలకు సబంధించి ఏజెన్సీ సర్టిఫికెట్ల కొరకు వెళ్లిన వారి నుండి మధ్య దళారుల సాయంతో డబ్బులు తీసుకొని సర్టిఫికెట్లు ఇస్తున్నారని ఆరోపించారు. తమ వద్ద ఆధారాలున్నాయని, దీనిపై విచారణ జరిపి తహసిల్దార్‌పై చర్యలు తీసుకొని పక్షంలో గిరిజన సంఘాలను ఏకం చేసి ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు దారావత్ సుభాష్, బోడ అశోక్, భూక్య కళ్యాణ్, మాలోతు పరమేష్‌లతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.




# తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి

*కేసముద్రం, నవంబర్ 11, ప్రభాతవార్త*

బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను రైతులు, ఇతర ఖాతాదారులు సకాలంలో చెల్లించి బ్యాంకు నిర్వహణకు సహకరించాలని కేసముద్రం యూనియన్ బ్యాంక్ మేనేజర్ స్వేత కోరారు. బ్యాంకు ఏర్పాటు చేసి 14 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఖాతాదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రుణాలు సకాలంలో చెల్లిస్తే ప్రభుత్వ వడ్డీలో రాయితి అందిస్తుందన్నారు. ఖాతాదారులు తమ ఖాతాలను ఆపివేయకుండా నడుపుకోవాలని, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన పాలసీ కలిగి ఉండాలని కోరారు. బీమా చేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బందితో పాటు పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లిని సన్మానించిన మార్కెట్ చైర్మన్

*కేసముద్రం, నవంబర్ 11, ప్రభాతవార్త*

టిఆర్ఎస్‌పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావును కేసముద్రం మార్కెట్ కమిటి చైర్మన్ మర్రి నారాయణరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అప్పగించిన ప్రతి భాధ్యతను విజయవంతంగా నెరవేరుస్తూ ముందుకు దూసుకువెళుతున్న రవీందర్‌రావు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎంతో స్పూర్తిగా నిలుస్తున్నారన్నారు. పలు ఎన్నికల్లో విపక్ష పార్టీలకు చెందిన ఉద్దండులను ఓడించి టిఆర్ఎస్‌కు విజయం సాధించి పెట్టిన ఘనత తక్కెళ్లపల్లికి దక్కుతుందన్నారు. వరస విజయాలతో పాటు ఇటీవల మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కూడా టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కొరకు కూడా రవీందర్‌రావు కృషి చేసారని, తనకు అప్పగించిన భాధ్యత ప్రకారం వ్యూహాత్మకంగా ప్రచారం చేపట్టి గెలుపు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా రవీందర్‌రావును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సర్పంచ్ భట్టు శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ సంకేపల్లి జనార్థన్‌రెడ్డి, ఎడ్ల వెణు, మంగళంపల్లి కన్న, మడత వెంకన్న పాల్గొన్నారు.

# వాగులో పడి గాజులగట్టువాసి మృతి

*కేసముద్రం, నవంబర్ 11, ప్రభాతవార్త*

మండలంలోని పెనుగొండ సమీపంలోని కట్టుగూడెం శివారులోని వట్టెవాగులో పడి గూడూరు మండలం గాజులగట్టు గ్రామానికి చెందిన పడిగె సతీష్ (25) మృతి చెందాడు. నాలుగు రోజుల క్రితం తన ముగ్గురు మిత్రులతో కలిసి వట్టెవాగు కట్టు వద్ద చేపలు పట్టేందుకు వెళ్లిన సతీష్ శుక్రవారం ఉదయం వాగులో శవంగా తేలాడు. ఈ సమాచారం అందుకున్న మృతుడి కుటుంబ సభ్యులు ఇక్కడికి చేరుకొని జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసారు. తమ కుమారుడు ప్రమాదవశాత్తు మృతి చెందలేదని, అతని మృతిపై అనుమానం ఉందని సతీష్ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. కాగా మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.






# చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

*జనగామ, నవంబరు11 ప్రభాతవార్త :*

జనగామజిల్లాకేంద్రంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో పాఠశాలలో భారతదేశ మొదటి విద్యాశాఖమంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యాదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి హాజరై మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం జాద్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరు కృషిచేయాలని కొనియాడారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, డీఎండబ్ల్యుఓ ఎస్‌డి.ఇస్మాయిల్, ప్రిన్సిపాల్ పి.అనిల్‌బాబు, స్థానిక కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు, మైనార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ముందు ఎల్ఐసీ ఏజెంట్ల నిరసన

*జనగామ టౌన్, నవంబరు11 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా కలెక్టరేట్ ముందు ఎల్ఐసీ ఏజెంట్లు తమ డిమాండ్లు నెరవేర్చాలని శుక్రవారం నిరసన వ్యక్తంచేసి అనంతరం వినతి పత్రాన్ని కలెక్టరేట్‌లోని ఏఓకు అందచేశారు. ఈసందర్భంగా జనగామజిల్లా ఎల్ఐసీ ఏజెంట్ల యూనియన్ అధ్యక్షుడు గొల్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఎల్ఐసీ పాలసీదారులకు బోనస్ రేట్లను పెంచాలని, పాలసీదారులకు లోన్లపై వడ్డీరేట్లను తగ్గించాలని, పాలసీ ప్రీమియంలపై జీఎస్‌టీని ఎత్తివేయాలని, ఐదుసంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పాలసీలను స్పెషల్ రివైవల్‌లో పూర్తి చేయాలని, పాలసీదారుల కేవైసీని అప్‌డేట్ చేయాలని, ఎల్ఐసీలో పనిచేస్తునన ఏజెంట్ల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఎల్ఐసీ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల కర్మాగారం జాతికి అంకితం

*కురవి, నవంబర్ 11, ప్రభాతవార్త:*

తెలంగాణలో పెద్దపల్లి జిల్లా రామగుండం నందు గల ఎరువుల కర్మాగారాన్ని నేడు ప్రధాని నరేంద్ర మోడీ జాతికి అంకితం చేయుటకు విచ్చేయనున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బిజెపి మండలాధ్యక్షులు శ్రీరామోజు నాగరాజు ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని మోడీ రామగుండంలో ఎరువుల కర్మాగారాన్ని జాతికి అంకితం చేయుట కొరకు మరిపెడ మండలంలోని సత్యనారాయణ ఫంక్షన్ హాల్ నందు ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. అట్టి కార్యక్రమానికి బిజెపి కార్యకర్తలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొణతం పెంటయ్య, గంధసిరి మధుగౌడ్, మూడు లింగన్న నాయక్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల సర్వే నెలాఖరుకు పూర్తి చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సత్యవతి రాథోడ్



**భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త**

నవంబర్ నెలాఖరు వరకు పోడు భూముల సర్వే పూర్తి చేసి గ్రామ, డివిజన్, జిల్లా సభలను పూర్తి చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోడు భూముల సర్వే, ధరణి ధరఖాస్తులు తదితర అంశాలపై కలెక్టర్, ఎస్పీలతో రాష్ట్ర సీఎస్ సోమేష్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలసి మంత్రి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోడు భూముల సర్వే ప్రక్రియ పకడ్బందిగా పూర్తి చేయాలని, ఎక్కడ కూడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ కట్టుదిట్టంగా సర్వే పనులు పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ నెల మొదటి వారంలో అర్హత కలిగిన వారికి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందించేందుకు సీఎం కేసిఆర్ నిర్ణయించారని, ఈ నెలాఖరు వరకు సర్వే పనులు పూర్తిచేయాలన్నారు. జిల్లాలలో ఎట్టి పరిస్థితుల్లో అటవీ భూముల ఆక్రమణకు అనుమతించరాదని, అటవీ, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి, భూములు ఆక్రమణకు గురికాకుండా గ్రామ సభల్లో తీర్మాణం చేయాలన్నారు. సీఎస్ సోమేష్‌కుమార్ మాట్లాడుతూ ధరణి టిఎం 33 మాడ్యుల్‌లో పెండింగ్ ధరఖాస్తుల పురోగతి, పోడు భూముల సర్వేపై జిల్లాల వారిగా సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ భవేశ్‌మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 25394 పోడు ధరఖాస్తులలో ఇప్పటి వరకు 16665 పరిశీలించామని, జిల్లాలో 71 టీంలను ఏర్పాటు చేసి పోడు భూముల సర్వే నిర్వహించామని, నవంబర్ చివరి నాటికి పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, డిఎఫ్ఓ లావణ్య, డీఎస్పీలు రాంమోహన్‌రెడ్డి, ఏ రాములు, ఆర్‌డిఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

అటవీ హక్కు పత్రాల కొరకు సమర్పించిన ధరఖాస్తుల పరిశీలన కార్యక్రమం వేగవంతంగా పరిశీలన చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అటవీ హక్కు పత్రాల పంపిణీ కొరకు చేపడుతున్న పరిశీలన కార్యక్రమంపై హైద్రాబాద్ నుండి రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్లు, అటవీ శాఖ, పోలీసు శాఖతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మంత్రి సమీక్షించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. శశాంక మాట్లాడుతూ ఇప్పటివరకు 35 వేల అటవీ హక్కు పత్రాలకు ధరఖాస్తులు చేసుకున్నారని, 11 వేలు మాత్రమే పరిశీలనలో ఉన్నాయని, అదనపు సిబ్బందితో పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతంగా చేపట్టామని, పది రోజులలో పూర్తి చేస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, గిరిజన సంక్షేమాధికారి ఎర్రయ్య, ఉన్నారు.

# వృదాగా పోతున్న సాగునీరు... పట్టించుకోని అధికారులు



**చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**

సాగునీరు వృదాగా పోతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మండలంలోని ఎల్లాయిగూడెం ఆయకట్టు రైతులు పేర్కొంటున్నారు. గ్రామంలో ఉన్నటువంటి ఊరచెరువు క్రింద 300 ఎకరాల్లో వరి పంటలు సాగయ్యాయన్నారు. సమీపంలోని బోడమాణిక్యతండా పదహారుచింతల్, చెరువుకొమ్ముతండాలోని రైతులంతా వరి పంటలు సాగు చేశామన్నారు. ప్రస్తుతం వరి పంటలు చేతికందే దశకు వచ్చాయన్నారు. మరికొద్ది రోజుల్లో వరికోతలు మొదలవుతాయన్నారు. ఈ క్రమంలో కొద్ది రోజుల నుండి చెరువు తూము ద్వారా సాగునీరు వృదాగా పోతుందంటున్నారు. దీనిని అరికట్టాలని సంబందిత రెవిన్యూ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని రైతులు బోడ రవినాయక్‌తో పాటు జేతురామ్, బానోతు రవి, సార్య, కోమ్లా, సాక్రియా, రమేష్, మోహన్, కేశవులు, కుమారస్వామిలు పేర్కొన్నారు. నీరు ఇలా వృదగా పోవడం వల్ల దెబ్బతినే పరిస్థితి వచ్చిందన్నారు. అంతేగాక వరి కోతలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందంటున్నారు. అలాగే రబి సీజన్‌లో పంటల సాగుకు నీటి కొరత ఏర్పడే పరిస్థితి వస్తుందంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి వృదాను అరికట్టి సాగు నీటిని కాపాడాలని వారు పేర్కొన్నారు. కాగా ఈ విషయంపై సంబందిత మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ స్వామి ప్రభాతవార్తతో మాట్లాడుతూ నీటి వృదా తమ దృష్టికి రాలేదన్నారు. నీటిని అరికట్టేందుకు స్థానిక వీఆర్ఏను ఆదేశించి చెరువు వద్దకు పంపడం జరిగిందన్నారు.

# పారిశుద్ధ్య ప్రమాణాలు పాటించాలి

**భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త**

పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదగాలంటే పరిశుభ్రత, పారిశుద్ధ్య ప్రమాణాలను పాటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీఎర్‌హెచ్ఓ డాక్టర్ దనసరి శ్రీరాం అన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులకు పారిశుద్ధ్య, పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరాం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలు కలిగిన ఆహార పదార్థాలను అందజేయాలని, కూరగాయల వంటకు ఉపయోగించే సామాగ్రిని కొనుగోలు చేయాలని, వంట పాత్రలను శుభ్రంగా కడగాలని సూచించారు. వెలుతురు వచ్చినటువంటి వంటగదిని వినియోగించాలని, క్రిమికీటకాలు ఎలుకలు, బొద్దింకటు, బల్లులు రాకుండా చూసుకోవాలని కోరారు. విధిగా పిల్లలకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ కోమురయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, వెంకటమ్మ, ఇంచార్జీ డిప్యూటి డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్

# పోటీలకు కేజీబీవి విద్యార్దిని

**వేలేరు నవంబర్ 11ప్రభాతవార్త:**

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు కేజీబీవి విద్యార్దిని కె.నయనతార ఎంపిక అయినట్లు పాఠశాల పిటి అందె కిరణ్మయి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పిటి మాట్లాడుతూ ఈ నెల 8వ తేదాన హన్మకొండలో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో వేలేరు కేజీబీవి విద్యార్దునులు పాల్గొనగా కె. నయనతార నిజామాబాద్ జిల్లా ధర్మారం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫిసర్ కె. స్రవంతి లో పాటు ఉపాధ్యాయులు విద్యార్దినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్దినిలు పాల్గొన్నారు.



# ఉచిత శిక్షణా శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

## సింగరేణి జీఎం బి శ్రీనివాసరావు



**భూపాలపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త**

సింగరేణి ఆద్వర్యంలో నిర్వహించే ఉచిత దేహ దారుడ్య శిక్షణ శిభిరంను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత దేహ దారుడ్య శిక్షణ శిభిరాన్ని ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అద్యక్షతన నిర్వహించగా జీఎం శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉచిత ఫిజికల్ ట్రైనింగ్, వ్రాత పరీక్షల కొరకు శిక్షణ శిభిరంను ఏర్పాటు చేయటం జరిగిందని, ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని పోలీస్ ఉద్యోగాలను సాధించాలన్నారు. అభ్యర్థులకు కావలసిన అన్ని మౌలిక సదూపాయాలను సంస్థ ఏర్పాటు చేయటం జరిగిందని, గత కొన్ని సంవత్సరాలుగా పోలీస్, ఆర్మీ విభాగాల్లో పోటీ పడుతున్న నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తున్నందున ఇప్పటికే వేలాది మంది ఉద్యోగాల్లో చేరారని అన్నారు. శిక్షణ కొరకు వచ్చిన అభ్యర్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, సిఎంఓఏఐ అద్యక్షుడు టి వెంకట్రామిరెడ్డి , సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ ఎండి షరీఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్, యూనియన్ నాయకులు దేవరకొండ మదు, పి శ్రీనివాస్, కో ఆర్డినేటర్ ప్రవీణ్, శిక్షకుడు జబ్బ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్టాఫ్‌బాల్ పోటీలకు

# మల్లంపల్లి విద్యార్థులు ఎంపిక



**దుగ్గొండి, నవంబర్ 11, ప్రభాతవార్త**

మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు అనుముల కీర్తన, శనిగరపు దీపిక, జనగాం కరుణశ్రీలు రాష్ట్ర స్థాయి స్టాఫ్ బాల్‌పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పీఈటీ స్వప్న మాట్లాడుతూ ఈ నెల 10న ఓసిటి స్టేడియంలో జరిగిన వరంగల్ జిల్లా స్థాయి సబ్‌జూనియర్ స్టాఫ్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారన్నారు. రాష్ట్ర స్థాయి స్టాఫ్ట్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 13, 14 తేదిల్లో నిజామాబాద్ జిల్లాలోని ధర్మారాంలో జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ముప్పారపు జగదీష్, ఉపాధ్యాయులు రాదారాణి, మహేంద్రనాద్, శశిధర్, సురేష్, కృష్ణమూర్తి, నిర్మళ, సుధాకర్, మాధవరావు, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్మిక కుటుంబాన్ని ఓదార్చిన మహ్మద్ సాధిక్

**మామునూర్ నవంబర్ 11ప్రభాతవార్త:**

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కమిటి సభ్యుడు పోడి శెట్టి యాదగిరి వయస్సు 58సంవత్సరాలు ఆనారోగ్య కారణంగా శుక్రవారం రోజున మరణించండం జరిగిందని తెలిపారు. కార్మికుల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్‌కెఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ సాధిక్ పలువురు నాయకులతో కలిసి మృతదేహనికి పూల మాల వేసి వారి కుటుంబాన్ని ఓదార్చారు. యాదగిరి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ యాదగిరి మేస్త్రి వడ్డేపల్లి అడ్డ సంఘంలో ఎందరికో ఆదర్శ ప్రాయుడని అతను లేని లోటు వడ్డేపల్లి అడ్డకు తీరని లోటని మహ్మద్ సాధిక్ అన్నారు. వడ్డేపల్లి సంఘం అధ్యక్షుడు గుర్రల సదానందం, జిల్లా ఉపాధ్యక్షుడు మినుగు రవి, ఇనుముల దయాకర్, పసునూరి కోటి, కొమురయ్య, రవి తదితరులు కలిసి పాల్గొన్నారు.